



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 150 | ది. 15-8-2025 | శుక్రవారం | పేజీలు : 12 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 150 | Date : 15-8-2025 | Friday | Pages : 12 | Rs.1/- |


# సూపర్ సిక్స్-సూపర్ హిట్




# నేటి నుంచి మహిళలకు
# ఉచిత బస్సు ప్రయాణ పథకం

స్త్రీ శక్తి

బాబు సూపర్ 6

గౌII ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

## శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిచే


## 15 ఆగస్టు 2025, సాయంత్రం 4 గంటలకు ప్రారంభం

మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

ఏడాదికి రూ. 1,942 కోట్లతో 'స్త్రీ శక్తి' పథకం అమలు

పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, మెట్రో ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ వంటి 5 రకాల ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం ఉచితం

బస్సు ఎక్కిన వెంటనే గుర్తింపు కార్డు చూపించి 'జీరో ఫేర్ టికెట్' అడగండి. ఛార్జీ లేదు... పూర్తిగా ఉచితం



స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

స్త్రీ శక్తి - సులభతరం, సురక్షిత ప్రయాణం

# గుడివాడ జనసేన పార్టీలో పెద్ద ఎత్తున చేరికలు..

● కండువాలు కప్పి జనసేనలోకి ఆహ్వానించిన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్..



**గుడివాడ,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** గురువారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ సమక్షంలో గుడివాడ పట్టణానికి చెందిన బీసీ నాయకులు కోలవెన్ను కొండలరావు, కాంద్రు రవీంద్ర, సాయన్న కృష్ణార్జున రావు మరియు మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 40 మంది జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ మీరందరూ జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ మరింత ప్రజల దగ్గరికి చేరువయ్యే విధంగా తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, పట్టణ ఉపాధ్యక్షులు వేమూరి త్రినాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సాయన రాజేష్, షేక్ మీరా షరీఫ్, వై శ్రీనివాసరావు, సీతారాం, మరపుపూర్ణ, విశ్వేశ్వరరావు, బెల్లివాడ పవన్, ఇమ్మిడిశెట్టి భాను, లోయ రాజ, వీర మహిళ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలో ఎక్కడున్నా తెలుగు వారికి సహాయమందిస్తా : ఎమ్మెల్యే రాము

-ఎమ్మెల్యే రాము సహకారంతో.. మస్కట్లో అష్టకష్టాలు పడిన జొన్నపాడు మహిళకు విముక్తి..



**గుడివాడ,ఆగష్టు 14 (వార్తాప్రభ)** :పొట్ట చేతపట్టుకుని ఒమన్ దేశం రాజధాని మస్కట్ వెళ్లి కష్టాలు పడిన ఓ తెలుగు మహిళ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చొరవతో తిరిగి సురక్షితంగా స్వదేశానికి చేరుకుంది. నందివాడ మండలం జొన్నపాడు గ్రామంలోని సొంత ఇంటికి చేరుకున్న బాధిత మహిళా దుర్గ.. గుడివాడ -ప్రజా వేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రామును కలిసి ఆయనకు, రాష్ట్ర విద్యా మంత్రి నారా లోకేశ్ కు కృతజ్ఞతలు తెలిపింది. మీరు సహాయం అందించుకుంటే నా పరిస్థితి ఊహించుకోవడానికే కష్టంగా ఉందని ఎమ్మెల్యే వద్ద బాధిత మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా బాధిత మహిళా దుర్గకు మనో ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే రాము.. స్వయం ఉపాధికి ప్రభుత్వ పథకాల నుండి సహకారం అందిస్తామన్నారు. తెలుగువారు ముఖ్యంగా గుడివాడ నియోజకవర్గానికి చెందిన వారు ప్రపంచంలో ఎక్కడ సమస్యల్లో ఉన్న తన శక్తి మేరకు వారికి సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము అన్నారు. అనంతరం బాధిత మహిళ దుర్గ తన ఆవేదనను మీడియా వద్ద వ్యక్తం చేసింది. అప్పులు పాలై కష్టాల్లో ఉన్న తనకు ఓ ఏజెంట్ చెప్పిన మాటలు విని ఆరు నెలల క్రితం మస్కట్ వెళ్ళినట్లు చెప్పింది. గత ఆరు నెలలుగా జీతం కూడా ఇవ్వలేదని బాధిత మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. చివరికి అనారోగ్యం పాలైనా పట్టించుకోకుండా పలు చోట్ల వెట్టి చాకిరీ చేయించేవారని తెలిపింది. తాను స్వదేశానికి వెళ్ళిపోతానంటే కొట్టేవారని, ఇంటికి వెళ్లాలంటే మూడు లక్షలు ఇవ్వాలని ఏజెంట్ బెదిరించేదని బాధిత మహిళా తెలిపింది. నా కష్టాన్ని కుటుంబ సభ్యులకు తెలుపగా.. ఎమ్మెల్యే వెనిగండ్ల రాముని కలిసి సహాయం చేయాలని విజ్ఞప్తి చేయగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే మంత్రి లోకేష్ ద్వారా ఇండియన్ ఎంబసీ ప్రతినిధులతో మాట్లాడి తనకు వెట్టి చాకిరి నుండి విముక్తి కల్పించారని తెలిపింది.

# సమాజాన్ని జాగృతం చేయడంలో.. సాహితీ సంస్థల కృషి అభినందనీయం

-కృష్ణాజిల్లా వాకర్స్ అసోసియేషన్ గవర్నర్ సనకా సుబ్బారావు



**గుడివాడ,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** సమాజాన్ని జాగృతం చేయడంలో సాహితీ సంస్థలు చేస్తున్న కృషి అభినందనీయమని కృష్ణాజిల్లా వాకర్స్ అసోషియేషన్ గవర్నర్ సనకా సుబ్బారావు పేర్కొన్నారు. తెలుగు భాషా వికాస సమితి ఆధ్వర్యంలో శ్రీనివాస్ మహల్ సెంటర్ లోని వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో నిర్వహించిన కరుణ శ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి జయంతి వేడుకల్లో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్యాణ శ్రీ జంధ్యాల వేంకట రామ శాస్త్రి కి జంధ్యాల పాపయ్య శాస్త్రి సాహితీ సాహితీ స్ఫూర్తి పురస్కారం -2025 అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషా వికాస సమితి సమన్వయ కర్త డి ఆర్ బి ప్రసాద్, ఎన్జీవో అసోషియేషన్ జిల్లా నాయకుడు షేక్ ఫరీద్ భాషా, ఆవిర్నినేని వెంకటేశ్వరరావు, మోకా మాధవరావు, చింతలూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



గుడివాడ పట్టణం బంటుమిల్లి రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ గంగా పరమతి సమేత భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఐదు అంతస్తుల రాజగోపురం పనులు పున ప్రారంభం జరిగి ఉన్నందున సదరు రాజగోపురం నిర్మాణం నిమిత్తం గుడివాడ పట్టణ వాస్తవ్యులు సూరపనేని గోపీచంద్ -సునీత దంపతులు రు॥ 10,016/- విరాళముగా ఇచ్చి ఉన్నారని కార్యనిర్మాణాధికారి కె.వి గోపాలరావు ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పట్టపు చిన్న తదితరులు పాల్గొన్నారు.

-గుడివాడ,ఆగష్టు 14 (వార్తాప్రభ) :


స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..
ఎండపల్లి గ్రామ పంచాయతీ ప్రజలకు అధికారులకు అనధికారులకు వివిధ హోదాలలో ఉన్న ప్రజా ప్రతినిధులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు అలాగే "వార్తాప్రభ" దినపత్రికకు వార్షికోత్సవ అభినందనలు.
పిన్నింటి ప్రభుప్రసాద్
సర్పంచ్
ఎండపల్లి పంచాయతీ
గుర్రం నాగ లక్ష్మయ్య
కార్యదర్శి
ఎండపల్లి పంచాయతీ
కృత్తివెన్ను మండలం

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
తుమ్మలచర్ల శ్రీనివాసులు
అధ్యక్షుడు,
గుడివాడ బార్ అసోయేషన్,
గుడివాడ, కృష్ణాజిల్లా..

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
జి. రత్న చంద్ర
గ్రంథాలయ నిర్వాహకులు,
చౌటపల్లి గ్రేడ్ 3 శాఖ
గ్రంథాలయం

వార్తాప్రభ కు వార్షికోత్సవ శుభాకాంక్షలతో
కలాన్ని కత్తిలా ఝుళిపిస్తూ..నిజాలను నిర్భయంగా రాస్తూ
ప్రజలకు... ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ..
సమాజాభివృద్ధికి అలుపెరుగని పోరాటం చేస్తున్న
వార్తాప్రభ దినపత్రిక యాజమాన్యానికి
సిబ్బంది... జర్నలిస్టు సోదరులకు
శుభాకాంక్షలు
వాసవి క్లబ్ వనిత విదర్భపురి, గుడివాడ
చలువాది లక్ష్మీసురేఖ ప్రెసిడెంట్
బోండా నాగవల్లి సెక్రటరీ
గోకవరపు రోహిణి ట్రెజరర్
వాసవి క్లబ్ గుడ్లవల్లేరు
వ్యవస్థాపక అధ్యక్షులు : Vn. చిట్టూరి శ్రీనివాసరావు
కార్యదర్శి : Vn. కొత్త వెంకట కుటుంబరావు
అధ్యక్షులు : Vn. M.G.V.V. గుప్తా
కోశాధికారి : Vn. బెజవాడ వెంకట శ్రీనివాసరావు
Vn. గాదె మోహన్‌బాబు
వాసవి క్లబ్ జిల్లా జాయింట్ సెక్రటరీ & నేత్రదాన ప్రోత్సాహకులు

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..
వాకర్స్ ఇంటర్నేషనల్
తెలుగు మహిళా వాకర్స్ క్లబ్, గుడివాడ
సెక్రటరీ : Wr. పిల్లి సునీత
ప్రెసిడెంట్ : Wr. యార్లగడ్డ సుధారాణి
ట్రెజరర్ : Wr. వీరమాచనేని శైలజ

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
రక్తదానం ప్రోత్సహిద్దాం...
సాయన కృష్ణార్జునరావు
రక్తదాత

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
కొనకళ్ళ సీతయ్య ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు
కొనకళ్ళ సీతయ్య
ఫ్యామిలీ బ్లడ్ డోనర్, కొనకళ్ళ ఛారిటబుల్ ట్రస్ట్

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..
పెదన నియోజకవర్గం లోని కృత్తివెన్ను మండలం ఇంతేరు గ్రామప్రజలకు అధికారులకు అనధికారులకు వివిధ హోదాలలో ఉన్న ప్రజా ప్రతినిధులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.అలాగే "వార్తాప్రభ" దినపత్రికకు వార్షికోత్సవ అభినందనలు..
పెదసింగు మోకమ్మ
సర్పంచ్
ఇంతేరు పంచాయతీ
గుర్రం నాగ లక్ష్మయ్య
కార్యదర్శి
ఇంతేరు పంచాయతీ
కృత్తివెన్ను మండలం

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..
నందిగామ సొసైటీ పరిధిలోని రైతులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.అలాగే "వార్తాప్రభ" దినపత్రికకు వార్షికోత్సవ అభినందనలు..
యరగాని నాగరాజు
పిఎసిఎస్ అధ్యక్షుడు
నందిగామ
పెదన మండలం.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..
కొంకేపూడి సొసైటీ పరిధిలోని రైతులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.అలాగే "వార్తాప్రభ" దినపత్రికకు వార్షికోత్సవ అభినందనలు..
కట్టా నాగరాజు
పిఎసిఎస్ అధ్యక్షుడు
కొంకేపూడి
పెదన మండలం..

శుభాకాంక్షలతో..
15 AUGUST
INDEPENDENCE DAY Celebration
మన దేశం గొప్ప చరిత్ర గల దేశం..
ఆ చరిత్రను గర్వంగా స్మరిస్తూ..
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
మండల వ్యవసాయ శాఖ అధికారి
మైలవరం-ఎన్టీఆర్ జిల్లా

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..
పెదన నియోజకవర్గం లోని కృత్తివెన్ను మండలం చిన పాండ్రాక గ్రామప్రజలు కు అధికారులకు అనధికారులకు వివిధ హోదాలలో ఉన్న ప్రజా ప్రతినిధులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.అలాగే "వార్తాప్రభ" దినపత్రికకు వార్షికోత్సవ అభినందనలు.
కోడ్రు బాయమ్మ
సర్పంచ్
చినపాండ్రాక పంచాయతీ
విప్పర్తి జయసుధ
కార్యదర్శి
చినపాండ్రాక పంచాయతీ
కృత్తివెన్ను మండలం

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..
ఆకులమన్నాడు సొసైటీ పరిధిలోని రైతులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.అలాగే "వార్తాప్రభ" దినపత్రికకు వార్షికోత్సవ అభినందనలు.
ఎజ్జు శివాజీ
పిఎసిఎస్ అధ్యక్షుడు,ఆకులమన్నాడు
మరియు పాలకవర్గం
గూడూరు మండలం.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..
వైఎస్సీపీ నాయకులు కార్యకర్తలకు మండల ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు... అలాగే "వార్తాప్రభ" దినపత్రికకు వార్షికోత్సవ అభినందనలు.
కొక్కిలిగడ్డ బాపూజీ (బాబ్జి)
మాజీ సర్పంచ్ చినగొల్లపాలెం
వైసిపి సీనియర్ నాయకులు కృత్తివెన్ను మండలం.

శుభాకాంక్షలతో..
జి.కొండూరు మండలం ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు అధికారులకు శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
మండల పంచాయతీరాజ్ శాఖ అధికారి
ఎన్టీఆర్ జిల్లా





# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com


సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 150 | ది. 15-8-2025 | శుక్రవారం | పేజీలు : 12 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 150 | Date : 15-8-2025 | Friday | Pages : 12 | Rs.1/- |


## ముఖ్యమంత్రి చేతుల మీదుగా విజయవాడలో స్త్రీ శక్తి ప్రారంభం

- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ కానుకకు శ్రీకారం
- సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారథి



**అమరావతి,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం "సూపర్ సిక్స్" హామీల్లో భాగంగా మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు ప్రయాణం హామీ అమలుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం విజయవాడ లో శ్రీకారం చుట్టనున్నారని - 9లో




































# ప్రభుత్వ ముందస్తు చర్యలతో.. సజావుగా బుడమేరులో వరద ప్రవాహం..

-పుట్టగుంట వంతెన వద్ద బుడమేరు వరద ప్రవాహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..






**గుడివాడ,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** సీఎం చంద్రబాబు ఆదేశాలతో కూటమి ప్రభుత్వం చేపట్టిన ముందస్తు చర్యల వల్ల.. భారీ వర్షాలు కురిసిన బుడమేరులో అవాంతరాలు లేకుండా వరద ప్రవాహం ఉధృతంగా ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. నందివాడ మండలం పుట్టగుంట వంతెన వద్ద బుడమేరులో వరద ఉధృతిని అధికారులతో కలిసి ఎమ్మెల్యే రాము గురువారం ఉదయం పరిశీలించారు. ఎగువ నుండి వస్తున్న వరద ఇన్ ఫ్లో వివరాలను అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. ఎప్పటికప్పుడు వరద వివరాలను తెలియజేయాలని అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు. ముందుగా బుడమేరు ఉధృతికి కోతకు గురైన 216 ఎన్.హెచ్ పిఎన్‌వ రహదారినీ పరిశీలించిన ఎమ్మెల్యే రాము డి.ఈ ఎన్.హెచ్ సత్యనారాయణతో ఫోన్లో మాట్లాడి.. రహదారికి సత్వర మరమ్మత్తులు చేపట్టాలంటూ సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ గతంలో కొద్ది వర్షాలకే బుడమేరులో వంతెన పైనుండి వరద నీరు ప్రవహించేదని, గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురిసిన, ఎగువ నుండి భారీగా వరద నీరు వస్తున్న నాటి పరిస్థితులు ఇప్పుడు కనిపించడం లేదన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో చేపట్టిన ముందస్తు చర్యల వల్ల బుడమేరులో అవాంతరాలు లేకుండా వరదనీరు సాఫీగా ముందుకు సాగిపోతుందన్నారు. ప్రభుత్వ చర్యలపై రైతులు కూడా హర్షం వ్యక్తం చేస్తూ తనకు ధన్యవాదాలు చెబుతున్నారని ఎమ్మెల్యే రాము తెలిపారు. ఎప్పటికప్పుడు వరద ప్రవాహాన్ని పర్యవేక్షిస్తున్నామని ప్రస్తుతానికి పరిస్థితి అదుపులోనే ఉందని రైతులు ప్రజలు ఎవరు ఆందోళన చెందనవసరం లేదని ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. కోతకు గురైన రహదారి మరమ్మత్తులకు మెటీరియల్ వస్తుందని, సత్వరమే ఈ పనులు కూడా జరుగుతాయన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, నందివాడ టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, డ్రైనేజీ శాఖ డీఈ నాగేంద్ర కుమార్, ఏ.ఈ. అనిల్, ఆర్&బి డి.ఈ. కామేశ్వరరావు, DT కిషోర్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, గోకవరపు సునీల్, సింగరాల రాధాకృష్ణ, యార్లగడ్డ రవిబాబు, ఉప్పల వెంకటేశ్వరరావు, కొండపల్లి రాఘవరెడ్డి, రామదేని వేణు, శ్రీనివాసరావు, ఏసుపాధం, అంజిరెడ్డి, మురళి, మద్దాలి ఈసాక్, దాసరి రాంబాబు, భాను ప్రసాద్, రమణ, పలకలేటి వెంకట సతీష్, ఖద్ద రామారావు, సాల్మాన్ రాజ్, పలువురు రైతులు, నీటి సంఘాల అధ్యక్షులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# వేయి రోజుల్లో వేయి వ్యాసాలు రాసిన రాం ప్రదీప్



**తిరువూరు, ఆగష్టు 14 (వార్తాప్రభ) :** వివిధ అంశాలపై వేలాది వ్యాసాలు రాసిన అతికొద్ది మంది రచయితలలో ఒకరిగా, అదే విధంగా వేయి రోజుల్లో వేయి వ్యాసాలు రాసిన వ్యాస రచయితగా (తెలుగు రాష్ట్రాల లో)తిరువూరుకు చెందిన జన విజ్ఞాన వేదిక ప్రతినిధి యం. రాం ప్రదీప్ గుర్తింపు పొందారు. బుధవారం ఆంధ్ర జ్యోతి పత్రికలో ప్రతిజ్ఞ రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావుపై వ్యాసంతో ఆయన ఈ గుర్తింపు పొందారు. తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా, ఎర్రుపాలెం మండలం, గుంటుపల్లి గోపవరం గ్రామంలో 1979లో జన్మించిన రాం ప్రదీప్ ఇప్పటి వరకు 8 పుస్తకాలు, వందకుపైగా పుస్తక సమీక్షలు, మూడు వేల వ్యాసాలు,కొన్ని కథలు, మరికొన్ని కవితలు రాశారు. ఆయన వ్యాసాల్లో ప్రతిజ్ఞ చేద్దాం,మతం మతానికి ప్రత్యామ్నాయం కాదు, మరో సాంస్కృతిక పునరుజ్జీవన ఉద్యమం అవసరం, మనిషిని మనిషిగా చూసేదే అంబేద్కరిజం,నాస్తికత్వమూ మత స్వేచ్ఛే వంటి వ్యాసాలు అత్యంత ప్రజాదరణ పొందాయి. ఆయన ఎక్కువగా శాస్త్రీయ దృక్పథం, అణగారిన వర్గాల వారి హక్కులు, ప్రజాస్వామ్య విలువలు వంటి తదితర అంశాలపై వ్యాసాలు రాస్తున్నారు. ప్రముఖ వెబ్సైటులలో కూడా రాంప్రదీప్ వ్యాసాలు ప్రచురింపబడటం విశేషం. ఈ రోజు ప్రత్యేకత పేరుతో ప్రతి రోజు ఒక వ్యాసం రాయడం మరో విశేషం.

# 16 నుండి 21 వరకు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు




**విజయవాడ,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** "త్రైత సిద్ధాంతం- ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక విజయవాడ కమిటీ" వారి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఆగస్టు నెల 16 వ తేది నుండి 21వ తేదీ వరకు 6 రోజుల పాటు జరగనున్నాయని ప్రబోధ సేవా సమితి విజయవాడ శాఖ వారు తెలిపారు.పాయకాపురం లోని నాగవంశం సంక్షేమ సంఘం మినీ కళ్యాణ వేదిక వద్ద శ్రీ కృష్ణాష్టమి వేడుకలు చేసి చివరి రోజు ఊరేగింపు నిర్వహిస్తారనీ పేర్కొన్నారు.ఈ వేడుకలు శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో ఆరు రోజుల పాటు జరుగుతాయి అని. ప్రతీ రోజు ఉదయం సాయంత్రం పూజా కార్యక్రమాలు జరుగుతాయని, సాయంత్రం ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. భగవద్గీత శ్లోకాల భావం వివరణజ పండుగల విశిష్టత, దేవాలయ రహస్యాలు, ఇందూ సాంప్రదాయాలు వంటివి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. 21 నా మధ్యాహ్నం దేవదేవుని పల్లకి ఊరేగింపు ఉంటుందని తెలిపారు.కావున ప్రతీ ఒక్కరూ విచేయవలసినదిగా కోరుతున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సమితి-ఇందూ జ్ఞాన వేదిక విజయవాడ కమిటీ అధ్యక్షుడు కాళ్ళ సత్యం మరియు తిరుపతి రావు, దుర్గారావు, సురేష్ లు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్య భద్రత మా లక్ష్యం కమిషనర్ మనోజ



**తిరువూరు, ఆగష్టు 14 (వార్తాప్రభ) :** కురుస్తున్న వర్షాలకు ప్రజలకు ఎటువంటి డ్రైనేజీ సమస్య తలత్తకుండా ముందస్తు చర్యలు భాగంగా పట్టణంలో పలు వార్డుల్లో పర్యటించిన మున్సిపల్ కమిషనర్ కె మనోజ ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే గారి ఆదేశాలతో పట్టణ సమస్యలను పరిష్కరించడంలో ముందుంటాము వర్షాలకు వలన డ్రైనేజీ సమస్య ఏర్పడితే మా దృష్టికి తీసుకొచ్చినట్లయితే తక్షణమే చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బంది కలగకుండా కచ్చా డ్రైనేజ్ ఏర్పాటు చేస్తాము ముఖ్యంగా ప్రజలు విజ్ఞప్తి మనమునివసిస్తున్న చుట్టూ ఉన్న ప్రదేశాలను శుభ్రంగా ఉంచండి వర్షాలు వల్ల అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నది తప్పనిసరిగా కాచి చల్లార్చిన మంచినీటిని తీసుకోవాలి ఆహార పదార్థములు నిల్వ ఉన్నాయి తీసుకోరాదు ఎప్పటికప్పుడు వేడి పదార్థాలని తీసుకోవాలి ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలి మున్సిపాలిటీ పరిధిలో ప్రతి వార్డులో దోమల వృద్ధ చందకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటాం ప్రజా ఆరోగ్య భద్రత మా బాధ్యత అని కమిషనర్ తెలిపారు

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - బిజెపి నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య



**నందిగామ,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** భారీ వర్షాల కారణంగా వర్షపు నీరు పల్లపు ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాల్లో ఎక్కువగా నిలిచి ఉందని దానిపై సదరు సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నారని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య తెలిపారు. గురువారం పట్టణంలో పలు ప్రాంతాలలో స్థానిక నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీశ గత రెండు రోజుల నుండి ప్రజలను అప్రమత్తం చేస్తూ వర్షాభావ పరిస్థితుల వలన అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ప్రజలు బయటికి రావాలని తెలిపినట్లుగా ప్రజలను ముందుగా మేలుకొలుపు చేయటం వల్ల ఎటువంటి నష్టం వాటిల్లకుండా ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉన్నారని అన్నారు. ఎవరికైనా అత్యవసర పరిస్థితులు వస్తే అధికారులు సూచించిన నెంబర్లకు ఫోన్ చేయాలని తెలిపారు. ఎప్పటికప్పుడు తమ పార్టీ కార్యకర్తలు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటారని అన్నారు. పట్టణ పరిధిలోని పెద్ద మసీదు పక్కన గల కుమ్మరి బజారు మరియు పంట పొలాలు వెనక ఏరియా ఉమా కాలనీ పలు ప్రాంతాల్లో కలయతిరిగారు. అధికారుల సూచనలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. ఉమా కాలనీలో ఓ చిన్న రేకుల షెడ్డులో 90 సంవత్సరాల భార్య భర్త వృద్ధులు నివసిస్తున్న ఇంట్లోకి నీరు రావడంతో వారిని సురక్ష ప్రాంతానికి తరలించి వారికి కావలసిన నిత్యవసరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మునుగంటి కామేశ్వరరావు, నియోజకవర్గ కో కన్వీనర్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు,మండల అధ్యక్షుడు గంటా వెంకట్రావు,సీనియర్ నాయకులు షేక్ సైదా,రాఘవ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చినజగ్గంపేట గ్రామంలో కేన్సర్ వైద్యశిబిరం

- గ్రేస్ ఫౌండేషన్, ట్రినిటి హాస్పటల్ ఆధ్వర్యంలో




**గొల్లప్రోలు,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** గొల్లప్రోలు మండలం చినజగ్గంపేట గ్రామములో స్థానిక సచివాలయం ప్రాంగణంలో గ్రేస్ ఫౌండేషన్,ట్రినిటి హాస్పటల్ ఆధ్వర్యంలోకేన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో స్త్రీలకు రొమ్ము మరియు గర్భకోశ కేన్సర్ పై అవగాహనతో పాటు సుమారు 160 మందికి ఉచితంగా కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను ,సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. గడచిన వారం రోజులుగా కాకినాడ జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో రోటరీ క్లబ్ కాకినాడ,ఆల్ ఇండియా ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ సహకారంతో ఈ వైద్య శిబిరాల ద్వారా అనేక మందికి కేన్సర్ పై అవగాహన కల్పించడంతో పాటు వివిధ ఆరోగ్య సమస్యలకు సంబంధించిన నిపుణులైన వైద్యులతో వైద్యం సహాయం ఉచితంగా మందులు పంపిణీ చేసామని ట్రినిటి హాస్పటల్ డైరెక్టర్, ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు రిక్కి గూటం తెలియజేసారు. చినజగ్గంపేటలో జరిగిన ఈ వైద్యశిబిరంలో గ్రేస్ కేన్సర్ ఫౌండేషన్ వైద్యులతో పాటు, ట్రినిటి హాస్పటల్, హాసిని దంతవైద్యశాల, కాకినాడ ఫిజియోథెరపీ, దృష్టి కంటి ఆసుపత్రి వైద్యులు సిబ్బంది, సర్పంచ్ ఒమ్మి మల్లికార్జున రావు, జోయల్ రాజు,గూట్ల మోషే, జి. ప్రేమానందం తదితరులు సహకరించారు.

# బిజెపి మున్సిపల్ నాయకుల ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

*మనం సైతం దేశం కోసం అంటూ కూకట్ పల్లి బిజెపి నాయకులు తిరంగా జండాలతో ర్యాలీ*





కూకట్ పల్లి 14 ఆగస్ట్ (వార్తా ప్రభ): కూకట్పల్లి నియోజకవర్గం 79 వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా గురువారం మార్చ్ ఫర్ ది నేషన్ హర్ ఘర్ తిరంగా యాత్ర నిర్వహించారు. స్వచ్ఛ భారత్ అభియన్ అధ్యక్షుడు మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ యాత్రను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు పాల్గొన్నారు. విద్యార్థు లు ఎన్ సీసీ విద్యార్థి లు 1,000 మీటర్ల భారీ జాతీయ జెండాను ప్రదర్శించి దేశభక్తిని చాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బీజేవైఎం నాయకులు,కళాశాల,పాఠశాల విద్యార్థులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# చాట్రాయిలో అంతర్ జిల్లాల దొంగ అరెస్ట్.



నూజివీడు:ఆగస్టు 14 :(వార్తా ప్రభ ప్రతినిధి) నూజివీడు నియోజకవర్గంలోని చాట్రాయి పోలీసులు అంతర్ జిల్లాల దొంగను అరెస్ట్ చేసినట్లు నూజివీడు డిఎస్పి కే వి వి ఎన్ వి ప్రసాద్ తెలిపారు. గురువారం నూజివీడు రూరల్ సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పల్లి జిల్లాల్లో హిందూ దేవాలయాలు, మసీదులు, క్రైస్తవ ప్రార్థన మందిరాలలో హుండీలను కొల్లగొడుతున్న అంతర్ జిల్లా దొంగను అరెస్ట్ చేసిన చాట్రాయిలో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో ద్విచక్ర వాహనంపై అనుమానాస్పదంగా వెళుతూ కనిపించిన ఏలూరు జిల్లా, ఏలూరు పట్టణానికి చెందిన పటాన్ సలార్ ఖాన్ (56) అనే ముద్దాయిని అరెస్ట్ చేసినట్లు తెలిపిన నూజివీడు డిఎస్పి కే వి వి ఎన్ వి ప్రసాద్ తెలిపారు. అదుపులోకి తీసుకున్న ముద్దాయిని విచారించగా పలుచోట్ల చోరీకి పాల్పడినట్లు తెలిసిందన్నారు. ముద్దాయి వద్ద చోరీ చేసిన రూ. 5,900/- నగదు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు నూజివీడు డిఎస్పి కే వి వి ఎన్ వి ప్రసాద్ తెలిపారు. అరెస్టు కాబడిన పటాన్ సలార్ ఖాన్ పై ఏలూరు(25), నెల్లూరు(23), ఎన్టీఆర్ జిల్లాలో(3), మొత్తం 51 దొంగతనం కేసులు ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూజివీడు నియోజకవర్గంలోని గ్రామాల్లో ఉన్న హిందూ దేవాలయాలు, మసీదులు, క్రైస్తవ దేవాలయాల చుట్టుపక్కల అనుమానితులు ఎవరైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని డిఎస్పి కే వి వి ఎన్ వి ప్రసాద్ కోరారు. అంతర్ జిల్లాల దొంగలు అరెస్ట్ చేసిన చాట్రాయి ఎస్ఐ డి రామకృష్ణ, నూజివీడు రూరల్ ఎస్సై కె రామకృష్ణ, సిబ్బందిని డిఎస్పి కే వి వి ఎన్ వి ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు.

# వరుపుల రాజా ఆశయ సాధనకు కృషి చేస్తా


*రాజా జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ*

*పలు దాన, సేవా కార్యక్రమాలు చేపట్టిన సత్యప్రభ*



శంఖవరం, ఆగష్టు 14 (వారా ప్రభ) కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పూర్వ సమన్వయకర్త, దివంగత నేత స్వర్గీయ వరుపుల రాజా జయంతి వేడుకలను తెలుగు దేశం, భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీ శ్రేణులు గురువారం వైభవంగా నిర్వహించాయి. భాగంగా ఎమ్మెల్యే సత్యప్రభ కుటుంబ సభ్యులతో కలిసి ప్రతిపాడు మండలంలోని రాజా జన్మస్థలం పెదశంకర్లపూడిలోని రాజా స్మృతి వనంలో రాజా సమాధి వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రత్తిపాడులోని రాజా స్వగృహానికి సమీపంలోని రాజా విగ్రహానికి ఎన్.డి.ఏ. కూటమి శ్రేణులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులను అర్పించారు. తాత వరుపుల తమ్మారావు జ్ఞాపకార్థం నియోజకవర్గంలోని ప్రత్తిపాడు, ఏలేశ్వరం, శంఖవరం, రౌతులపూడి మండలాల్లో వరుపుల తమ్మారావు ఫౌండేషన్ పేరుతో మనువడు వరుపుల రాజా కొనసాగించిన వివిధ సామాజిక హిత సామాజిక సేవా కార్యక్రమాలకు కొనసాగింపుగా రాజా సామాజిక, రాజకీయ ఆశయాలకు వారసురాలిగా ఎమ్మెల్యే సత్యప్రభ కూడా నియోజకవర్గం వర్గం వ్యాప్తంగా సుడిగాలి పర్యటన చేసి వివిధ సేవా కార్యక్రమాలను ఫౌండేషన్ తరఫున స్వచ్ఛందంగా నిర్వహించారు. తొలుత రాజా స్మృత్యర్థం రాజా అభిమానులు ప్రత్తిపాడు లయన్స్ క్లబ్బులో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే పెదశంకర్లపూడిలోని మండల ప్రజా పరిషత్తు ప్రాథమిక పాఠశాల, జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్టీలు కంచాలు, గ్లాసులు, నోటు పుస్తకాలను ఫౌండేషన్ తరఫున బహూకరించారు. మధ్యాహ్నం మూడు గంటలకు శంఖవరం మండలం కత్తిపూడిలోని కృష్ణుడు గుడి వీధిలో ఫౌండేషన్ తరఫున ఇంటింటికీ ఉచిత సంచార వైద్యం పేరుతో రెండు ప్రత్యేక వాహనాల్లో ఉచిత బి.పి, చక్కెర పరీక్షలను నిర్వహించగా ఎమ్మెల్యే మందులను పంపిణీ చేశారు. అలాగే ఇదే గ్రామంలోని ఓ లబ్ధిదారుకు గుడ్లను అమ్మడానికి ఉపయోగించే ఎగ్ కార్ట్ యంత్ర బండిని ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఏలేశ్వరం నగర పంచాయతీలోని సాంఘిక సంక్షేమశాఖ ఎస్సీ బాలికల వసతి గృహానికి, కత్తిపూడి, శంఖవరంలోని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమశాఖ ఎస్సీ బాలుర వసతి గృహాలకు, శంఖవరంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ, ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలకు ఇంటెక్స్ అల్ట్రా యు.హెచ్.డి. స్మార్ట్ టీవీలను ఒక్కొక్కటి చొప్పున ఫౌండేషన్ తరఫున ఎమ్మెల్యే బహుకరించారు. ప్రత్తిపాడు, ఏలేశ్వరం, రౌతులపూడి మండలాల్లోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన నైస్ స్టార్ సీలింగ్ ఫ్యాన్లను వరుపుల తమ్మారావు ఫౌండేషన్ తరఫున ఎమ్మెల్యే బహూకరించారు.

# 44వ జాతీయరహదారిపై నత్త నడకనసాగుతున్న ఫ్లైవోవర్ల నిర్మాణం



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 14 (వార్తా ప్రభ) :** గత రెండు సంవత్సరాలనుండి 44వ జాతీయ రహదారిపై బోయినపల్లి చెక్ పోస్ట్ నుంచి మేడ్చల్ వరకు నిర్మిస్తున్న వరుస ఫ్లైవోవర్ల పనులు నత్త నడకన సాగుతుండటం, ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నా జాతీయ రహదారి ప్రాధికార సంస్థ నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. నిర్మాణంలో ఫ్లైవోవర్లకు ఇరు ప్రక్కలా రోడ్లు పూర్తిగా ధ్వంసం అయిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుచిత్రా సెంటర్ రైల్వేస్టేషన్ నుంచి సుచిత్రా కూడలి వరకు ఉన్న సర్వీస్ రోడ్డు పూర్తిగా చెత్తా చెదారం, నిర్మాణవ్యర్థాలు, బండరాళ్ళతో నిండిపోయి ఉంది. ఈ విషయంలో జాతీయ రహదారి ప్రాధికార సంస్థ ఏమాత్రం పట్టిచుకోకపోవటం దురదృష్టకరం. ఫ్లైవోవర్ల నిర్మాణంలో తీవ్ర జాప్యం వల్ల రామరాజు నగర్ నివాసం ఉండే హైకోర్టు న్యాయవాది కె.వి. రమణమూర్తి ఇటీవల జాతీయ రహదారి ప్రాధికార సంస్థకు సమాచార హక్కు చట్టం ద్వారా జాతీయ రహదారిపై ఫ్లైవోవర్ల నిర్మాణ పనులు ఎందుకు జాప్యం అవుతున్నాయి? ఈ ఫ్లైవోవర్ల నిర్మాణం ఎప్పటికి పూర్తికాగలదు? ఈ ఫ్లైవోవర్లను ఏ సంస్థ నిర్మిస్తోంది? సుచిత్రా సెంటర్ రైల్వేస్టేషన్ నుంచి సుచిత్రా కూడలి వరకు ఉన్న సర్వీస్ రోడ్డును ఎందుకు వాహనాల రాకపోకలకు అనువుగా లేదు? అనే కీలక ప్రశ్నలు సంధించారు. ఈ ఫ్లైవోవర్ల నిర్మాణంపై జాతీయ రహదారి ప్రాధికార సంస్థ సరైన సమాధానాలు ఇవ్వకపోతే ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం ద్వారా న్యాయం పొందే విషయం పరిశీలించనున్నట్టు ఆయన తెలియజేసారు

# సమిష్టి కృషితోనే సమస్యల పరిష్కారం!!

**● ఎట్టకేలకు స్టేట్ హైవే సాధన సమితి పోరాటానికి స్పందన ● జూలపల్లి మండల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం ● రాష్ట్ర రహదారితో రవాణా, బిజినెస్ పెరుగుదల ● స్టేట్ హైవే సాధన సమితి కన్వీనర్ మారం తిరుపతి యాదవ్**



**పెద్దపల్లి/ జూలపల్లి: ఆగస్టు 14 (వార్తాప్రభ ప్రతినిధి)** సమిష్టి కృషితోనే సమస్యల పరిష్కారం సాధ్యం అని స్టేట్ హైవే సాధన సమితి కన్వీనర్ మారం తిరుపతి యాదవ్ అన్నారు. ఈ మేరకు గురువారం జూలపల్లి రాష్ట్ర రహదారి ప్రాధాన్యతపై కేంద్రమంత్రి బండి సంజయ్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీకి లేఖ రాయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పత్రికా ప్రకటనలో వివిధ వివరాలను వెల్లడించారు. గత సంవత్సర కాలంగా కాళేశ్వరం నుండి కామారెడ్డి వరకు జూలపల్లి మండలం మీదుగా స్టేట్ హైవే గుర్తించాలని సంతకాల సేకరణ ఉద్యమాన్ని చేపట్టిన నేపథ్యంలో పెట్టకేలకు స్పందన లభిస్తుండడం శుభ సూచకమని ప్రకటనలో పేర్కొన్నారు. జూలపల్లి మండల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం తెలిపారు. రాష్ట్ర రహదారితో రవాణా, బిజినెస్ పెరుగుతుంది అని వివరించారు.

# శేరిలింగంపల్లి ఆత్మీయ ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

**శాసనసభ్యులు అరికెపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,ఆగస్టు 14 (వార్తాప్రభ):**79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారత దేశ,తెలంగాణ రాష్ట్ర,శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ,ప్రజా ప్రతినిధులకు,కార్పొరేటర్లకు అధికారులకు, అనాధికారులకు,నాయకులకు,కార్యకర్తలకు,వార్డ్ మెంబర్లకు,ఏరియా కమిటీ ప్రతినిధులకు,పాత్రికేయ మిత్రులకు,శ్రేయభిలాషులకు, అభిమానులకు,కాలనీల అసోసియేషన్ సభ్యులకు,కాలనీ వాసులకు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలిపారు.ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ భారత 79 వ స్వాతంత్ర్య దినోత్సవ భారత జాతి స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేందుకు పోరాడిన త్యాగధనులందరికీ జోహార్లు అర్పించారు.ప్రజాభివృద్దే కేంద్ర బిందువుగా,ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారం దిశగా సీఎం రెంవత్ రెడ్డి సుపరిపాలన సాగిస్తున్నారు అని,అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందని,ప్రతి సంక్షేమ పథకం పేదవారికి చేరినప్పుడే నిజమైన స్వాతంత్రంఅని.ప్రభుత్వ పథకాలను తీసుకువచ్చే ముందు పేద ప్రజలను గుర్తుకు తెచ్చుకోవాలని మహాత్మాగాంధీ చెప్పారు.అని పిఏసీ చైర్మన్ గాంధీ పేర్కొనడం జరిగినది,యువత మంచి స్ఫూర్తిదాయకమైన ఆలోచనలతో,గొప్ప గొప్ప లక్ష్యాలతో ముందుకువచ్చి దేశ,రాష్ట్ర,ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములు కావాలని యువతకు పిలుపునివ్వడం జరిగినది,ప్రజా పాలన దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని పిఏసీ చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది.ఎందరో మహానుభావుల త్యాగపలం స్వతంత్ర భారతం అని,మహానియులను స్మరించుకోవడం మన విధి అని, ఈ నెల ఆగస్ట్ 15 న ప్రతి ఇంటిపైన త్రివర్ణ పతాకం ఎగురవేసి సంబరాలను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని పిఏసీ చైర్మన్ గాంధీ పేర్కొన్నారు.అదేవిధంగాఇంటి ఇంటింటా జాతీయ పతాకాన్ని ఎగురావేసి,స్వతంత్ర భారత కీర్తిని నలుదిశలా చాటాలని,అన్నారు.స్వతంత్ర పోరాట యోధులను స్మరిస్తూ, వారి స్ఫూర్తిని ముందుకు తీసుకోని వెళ్లాలని కోరారు.సంక్షేమం,అభివృద్ధి దిశగా మన భారత దేశం అడుగులు వెయ్యటంలో ప్రతి భారతీయుని పాత్ర ఉండాలని అన్నారు. ఏ దేశమేగిన,ఎందు కాలిడిన పొగడరా నీ తల్లి భూమి భారతిని అనే విషయాన్నీ ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకొని భారతదేశ ఖ్యాతిని పెంచాలని కోరారు.సర్వమత సమ్మేళనంగా ముందుకు భారతీయులు కదిలి, దేశ అభివృద్ధికి తోడ్పాడాలని పిఏసీ చైర్మన్ గాంధీ కోరారు.

# అప్మెల్ ఆంధ్రకే రావాలి మైలవరం ఎమ్మెల్యే వసంత ఆశాభావం

**శీలా బేడీ కమిటీ ప్రాథమిక నిర్ణయం**




**ఇబ్రహీంపట్నం, ఆగష్టు 14 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఎంతోమంది రైతుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన అప్మెల్ సంస్థ రాబోయే రోజుల్లో ఆంధ్రాకే చెందుతుందని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేశారు. కొండపల్లిలో ఏపీహెచ్ఎంఈఎల్ ను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి గురువారం సందర్శించిన ఎమ్మెల్యే వసంత మీడియాతో మాట్లాడారు. 1976లో ఇక్కడ సంస్థను స్థాపించేందుకు నాడు 42 వేల రైతు కుటుంబాలు షేర్లు పెట్టాయని చెప్పారు. అనంతరం ప్రభుత్వ సౌలభ్యం కోసం రూపాయికి 70 శాతం షేర్లు సింగరేణి కాలరీస్ కు బదిలీ చేసిందన్నారు. సింగరేణి కాలరీస్ కు ఇస్తే వారికి కావలసిన ఎక్యూప్ మెంట్ తయారు చేస్తారని, ఇక్కడ ఉపాధి లభిస్తుందని నాడు షేర్లు తాత్కాలికంగా బదిలీ చేసినట్లు వివరించారు. అయితే రాష్ట్ర విభజన తరువాత సింగరేణికి 70 శాతం షేర్లు ఉన్నాయి కాబట్టి సింగరేణికి చెందాలని తెలంగాణ ప్రభుత్వం పట్టు పట్టిందన్నారు. విభజన చట్టంలో ఎక్కడ ఆస్తులు అక్కడే అని చెప్పినా.. సింగరేణిలో ఎక్కువ షేర్లు ఉండటంతో అప్మెల్ ఆంధ్రాకు చెందలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం 9, 10 షెడ్యూల్లో ఉన్న ఈ అంశంపై శీలా బేడీ కమిటీ చర్చించిందని చెప్పారు. ఇరువు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి చర్చల్లోనూ ఈ అంశం ప్రస్తావనకు వచ్చిందన్నారు. శీలా బేడీ కమిటీ అప్మెల్ ఆంధ్రాకు చెందుతుందని ప్రాథమిక నిర్ణయం తీసుకుందన్నారు. అప్మెల్ ఆంధ్రాకు చెందాలని ఆకాంక్షించారు. ఇటీవల అప్మెల్ లో తొలగించిన 13 మంది సీఎల్స్ ను విధుల్లోకి తీసుకోవాలని కోరామన్నారు. త్వరలో కొత్త వర్కులు వస్తున్నాయని, తిరిగి 13 మందిని విధుల్లోకి తీసుకుంటామని సంస్థ ఎండీ, చైర్మన్లు హామీ ఇచ్చారన్నారు. సంస్థలో ప్రస్తుతం పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికులు మొత్తం 151 మంది పనిచేస్తున్నారని, ఆ 13 మంది భారం కాదన్నారు. ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు 58 నుంచి 61 సంవత్సరాలకు పెంచాలని డిప్యూటీ సీఎం విక్రమార్కను కోరునట్లు తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే వివరించారు.

పక్షవాతం ఉన్న మహిళల కు సహకారం అందించిన మేడిది సుబ్బయ్య ట్రస్ట్

**హనుమాన్ జంక్షన్, ఆగస్ట్ 14 (వార్తాప్రభ)**కృష్ణాజిల్లా బాపులపాడు మండలం పెరికీడు గ్రామానికి చెందిన పడాలి సింహాచలం అనే మహిళకు పుట్టకనుంచి పక్షవాతం జబ్బుతో బాధపడుతుంది.35 సంవత్సరాలుగా నడవడం మాట్లాడటం రాదు. ఆ మహిళ కు సంబంధించి అన్ని పనులు నిరుపేద కుటుంబానికి చెందిన వృద్ధులైన ఆ మహిళ తల్లిదండ్రులు పడాలి కామయ్య సాయమ్మ చేస్తుంటారు. వారి ఆర్థిక ఇబ్బంది తెలిసిన తెలుగుదేశం నాయకులు గొట్టాపు ప్రవీణ్ కుమార్, హైదరాబాద్ చెందిన మేడిది సుబ్బయ్య ట్రస్ట్ చైర్మన్ ఎం వెంకటేశ్వర్లు కు వివరించగా నిత్యవసర వస్తువులు అందించడంతో పాటు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మేడిది సుబ్బయ్య ట్రస్ట్ చైర్మన్ ఎం వెంకటేశ్వరావు, ట్రస్ట్ సభ్యురాలు జింక లలిత , రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు సుంకర సాంబశివ రాయల్ , తెలుగుదేశం నాయకులు గొట్టాపు ప్రవీణ్ కుమార్, ముప్పా గిరిబాబు ,కానుమోలు గ్రంథాలయ పాలకులు షేక్ రహీం తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాద్

# చిట్టి చేతులకు మట్టి పని



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, మండల కేంద్రంలోని ప్రభుత్వ పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు పాటలు నేర్పకుండా పిల్లలతో చాకిరీ చేయిస్తున్నారు . పాటల నేర్పాల్సిన ఉపాధ్యాయులే పాఠశాలలోని చెత్త చెదారాన్ని విద్యార్థులతో క్లిన్ చేపిస్తున్న వైనం చూసి పిల్లల తల్లి తండ్రులు ముక్కున వేలేసుకుంటున్నారు. పిల్లలు విద్యను అభ్యసించడానికి వస్తున్నారా లేక పనులు చేయడికి వస్తున్నారా అని కొందరు మండిపడుతున్నారు. ఇంత జరుగుతుంటే విద్యాకమిటీలు ఏం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల విద్యాధికారి వెంటనే స్పందించి పిల్లలతో వెట్టి చాకిరీ చేయిస్తున్న వారిపై చర్యలు చేపట్టాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు

# కే ఎల్ ఐ కాల్వ తెగిపోవడంతో ఉద్రిక్తత

*... ఎమ్మెల్యే కశిరెడ్డి సమీక్ష.*







**ఎల్బీనగర్ /ఆగస్టు 14 :(వార్తా ప్రభ (ప్రతినిధి)):** వెల్దండ మండలం లక్ష్మాపురం శివారు డి-82 వద్ద కే ఎల్ ఐ కాల్వ తెగిపోవడంతో స్థానికంగా ఉద్రిక్తత నెలకొంది.ఘటనాస్థలికి చేరుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి కాల్వ పనులను పునఃపరిశీలించి ,అధికారులతో సమీక్షించారు.ప్రజల ఆస్తులను ధ్వంసం చేసినవారిని ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచిపెట్టబోమని, నిందితులను గుర్తిస్తామని ,కఠిన చర్యలు తప్పవని కేఎన్ఆర్ టీం హెచ్చరించింది.ఈ ఘటనపై కాంగ్రెస్ నేతలు కూడా తీవ్రంగా స్పందించారు.

# దంతాలపల్లి టు సూర్యాపేట వెళ్లే మెయిన్ రహదారి గుంతలు పూడ్చాలి



**దంతాలపల్లి ఆగస్టు 14 (వార్తా ప్రభ)**దంతాలపల్లి చౌరస్తా అంబేద్కర్ విగ్రహం నుండి సూర్యాపేట క్రాస్ పెద్దముప్పారం రోడ్డు వరకు నిత్యం రద్దీగా ఉండే ఈరోడ్డు మొత్తం గుంతలు పడి రోడ్డు మొత్తం కొట్టుకుపోయింది మండల హెడ్ క్వార్టర్ అయిన దంతాలపల్లికి వివిధ గ్రామాల నుండి తమ సౌకర్యాలకోసం వేలాది మంది ప్రజలు రోడ్డు మీద ప్రయాణం చేస్తుంటారు. ఈ గుంతలు పడిన రోడ్డు వల్ల నిత్యం ప్రమాదాలు పొంచి ఉంది ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి వెంటనే తక్షణ చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ధర్మారపు పవన్ కుమార్ డిమాండ్ చేసారు.

# ఇంటర్నేషనల్ కరాటే పోటీలలో గోజుర్యు విద్యార్థులకు పతకాలు

**కరీంనగర్, ఆగస్ట్ 14: (వార్తాప్రభ)** ఈ నెల 9, 10 తేదీలలో కర్ణాటక రాష్ట్రంలోని శివమొగ్గలో జరిగిన 6వ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో కరీంనగర్ గోజుర్యు కరాటే సంస్థకు చెందిన 14 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని మొత్తం 11 గోల్డ్ మెడల్స్ 12 సిల్వర్ మెడల్స్ మొత్తం 23 మెడల్స్ సాధించి జిల్లాకే గర్వకారణంగా నిలిచారు. ఇందులో పి ముత్తయ్య కట, కుమిటే అంశాలలో రెండు గోల్డ్ మెడల్స్ సాధించాడు. ఎండి అర్హాన్ కట కుమిటే అంశాలలో రెండు గోల్డ్ మెడల్స్, ఎంవి హనీష్ కటాలో గోల్డ్ మెడల్, కుమిటేలో సిల్వర్ మెడల్, అన్విత్ కటాలో గోల్డ్ మెడల్, కుమిటేలో సిల్వర్ మెడల్, అనూజ్ ప్రసన్ కటలో సిల్వర్ మెడల్, కమిటీలో గోల్డ్ మెడల్, పి అక్షిత కటాలో గోల్డ్ మెడల్, కుమిటే లో సిల్వర్ మెడల్, అఖిల్ మని సాయి కటాలో గోల్డ్ మెడల్, కుమిటే లో సిల్వర్ మెడల్, శివ కేశవ్ కటాలో గోల్డ్ మెడల్, కుమిటే లో సిల్వర్ మెడల్, పి. అవి రూపు రెడ్డి ఖాతాలో గోల్డ్ మెడల్ డి అర్జున్ కటాలో సిల్వర్ మెడల్, హయాన్ కృష్ణ యాదవ్ కటాలో సిల్వర్ మెడల్, హర్షాన్ కృష్ణ యాదవ్ కటాలో సిల్వర్ మెడల్ సాధించారు.

# ఎడిటోరియల్

## వైఎస్సార్ వివేకా కాంబో మిస్...అందుకే అలా !

వైఎస్సార్ కి పులివెందుల కంచుకోట అని అంటారు. అది ఊరికే ఏమీ సాధ్యపడలేదు. ఆయన మూడున్నర దశాబ్దాల రెక్కల కష్టంతోనే ఆ కంచుకోట నిర్మితం అయింది అని అంటారు. వైఎస్సార్ రూపాయి డాక్టర్ గా తన వైద్య వృత్తిని ప్రారంభించారు. అలా గ్రౌండ్ లెవెల్ నుంచి ఎదిగిన వారు, జనంతో మమేకం అయిన వారు. ఆయన తొలి ఎన్నిక 1978లో జరిగింది. అతి చిన్న కరపత్రాలను ముద్రించి జనంలో ఆయన ప్రచారం చేస్తే మొదటి ప్రయత్నంలోనే ఎమ్మెల్యేగా చేసి జనాలు నీరాజనాలు పలికారు. అంతకంతకు పెంచుకుంటూ : అయితే తొలి విజయంతోనే వైఎస్సార్ రిలాక్స్ కాలేదు. తన పలుకుబడిని పరపతిని అంతకంతకు పెంచుకున్నారు. జనాలకు ఎపుడూ ఆయన అందుబాటులో ఉండేవారు. ఆయన ఎమ్మెల్యే అయినా మంత్రి అయినా ఎంపీ అయినా ప్రధాన ప్రతిపక్ష నాయకుడు అయినా పీసీసీ చీఫ్ అయినా పులివెందులను మరచిపోలేదు. ఆయన హైదరాబాద్ ఢిల్లీలో ఎక్కడ ఉన్నా పులివెందుల రంచనుగా వచ్చేవారు అని చెబుతారు. ఇక ఆయన వస్తే ఊరంతా పండుగే అన్నట్లుగా ఉండేదని అంటారు. ప్రజా దర్బార్ లతో: వైఎస్సార్ ప్రజా దర్బార్ లను నిర్వహిస్తూ జనం సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వారి మన్ననలు పొందారు. ఆయన ఊళ్ళో ఉంటే తెల్లవారు జామున పెరట్లో లేచిన పొయ్యి అర్ధరాత్రి అయినా ఆరకుండా ఉండేది అంటే ఎంత మంది వచ్చేవారో అర్ధం చేసుకోవాలని చెబుతారు. ఆయన వద్దకు వెళ్ళిన వారికి సమస్య పరిష్కారం అయినా కాకపోయినా ఎంతో ఓదార్పు అయితే దక్కేదని అంటారు. తమకంటూ ఒక నాయకుడు ఉన్నారని జనాలు సంతృప్తి చెందేవారు. అన్నకు మారుగా తమ్ముడు : ఇక వైఎస్సార్ ఊర్లో లేని సమయంలో అంతా తాను అయి తమ్ముడు వివేకానందరెడ్డి మొత్తం చూసేవారు జనాలను వెంటబెట్టుకుని మరీ ఆఫీసులకు వెళ్ళి సమస్యలు పరిష్కరించేవారు. ఆయన వద్ద ఎలాంటి భేషజాలు ఉండేవి కావని చెబుతారు. సామాన్యుడిగా ఉంటూ ప్రజలతో తాను అన్నట్లుగా వివేకా వ్యవహరించిన తీరుతోనే పులివెందుల వైఎస్సార్ ఫ్యామిలీకి అలా కట్టుబడి పోయింది. అది రాజకీయ బంధం కాదు అంతకంటే ఎక్కువగా ఒక భావోద్వేగంతో కూడుకున్న బంధంగా అన్నదమ్ములు ఇద్దరూ తీర్చిదిద్దారు. ఆ లోటు అలాగే ఉందా : వైఎస్సార్ గతించి 16 ఏళ్ళు పై దాటుతోంది. వివేకా మరణించి ఆరేళ్ళు అవుతోంది. ఆ లోటు అలాగే ఉంది అని అంటున్నారు. వైఎస్సార్ ప్లేస్ లో జగన్ వారసుడిగా ఉన్నారు. అలాగే వివేకా ప్లేస్ లో అవినాష్ రెడ్డి ఉన్నారు. కానీ ఆ పెద్దలను జనాలు మరచిపోలేకపోతున్నారు అని అంటున్నారు. ఈ జగన్ సైతం తండ్రి మాదిరిగా పులివెందులలో ప్రజా దర్బార్ ని నిర్వహిస్తున్నా మరింతగా జనాలకు కనెక్ట్ కావాల్సి ఉందని తాజా పరిణామాలు చెబుతున్నాయి. అంతే కాదు అవినాష్ సైతం ప్రజలతో మరింతగా ఉంటూ తమ కుటుంబం అన్న ఫీలింగ్ తీసుకుని రావాల్సి ఉందని అంటున్నారు. ఏది ఏమైనా ఓటమి ఒక గుణ పాఠం మాత్రమే. ఈ రోజుకీ వైఎస్సార్ కుటుంబం పట్ల పులివెందుల జనంలో అభిమానం ఉంది. కానీ దానిని ఇంతకు ఇంతా పెంచుకొని పదిలపరచుకోవాల్సిన అవసరం ఉందని అంటున్నారు. ఆ దిశగా వైసీపీ చేసే ప్రయత్నాలే ఆ పార్టీకి శ్రీరామ రక్షగా మారుతాయని అంటున్నారు.

## విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానములో........

### .. దసరా-2025 ఏర్పాట్లపై రాష్ట్ర దేవాదాయ శాఖ కమీషనర్ శ్రీ కె. రామచంద్ర మోహన్ పరిశీలన





విజయవాడ పశ్చిమ ఆగస్టు 14 :(వార్తా ప్రభ ప్రతినిధి). ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ కమీషనర్ కె. రామ చంద్రమోహన్ కార్యనిర్వహ ణాధికారి వి.కె. శీనానాయక్ తో కలిసి దేవస్థానంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను, ముఖ్యంగా దసరా – 2025 పండుగకు సంబంధించి చేపడుతున్న ప్రధాన నిర్మాణ పనులను పరిశీలించారు. నూతన లడ్డూ పోటు నిర్మాణ పనులను పరిశీలించి, భవనం కోసం చక్కగా ప్రణాళిక బద్ధమైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ు. నూతన అన్నదానం భవన నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, దసరా–2025 కు తాత్కాలిక ఏర్పాట్లను వేగవంతం చేయాలని కోరారు. ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్‌ను తనిఖీ చేశారు.నూతన బిటి రోడ్డు , ఘాట్ రోడ్డు మరమ్మతులు త్వరగా చేయాలని ఆదేశించారు. శివాలయం మెట్ల నుండి కనకదుర్గ నగర్ ప్రవేశ ద్వారం వరకు నూతన బి టి రోడ్డు నిర్మాణం అలాగే ప్రస్తుతం ఉన్న ఘాట్ రోడ్డు మరమ్మతులకు ఆదేశాలు జారీ చేశారు.**తాత్కాలిక ఏర్పాట్లు** : పండుగ ప్రారంభానికి 10 రోజుల ముందుగానే పైన పేర్కొన్న భవనాల్లో తాత్కాలిక ఏర్పాట్లను పూర్తి చేయాలని ఇంజనీర్లను ఆదేశించారు. ఈ పర్యట న లో దేవాదాయ శాఖ సి.ఇ. శేఖర్, దేవస్థానం కార్యనిర్వహణ ఇంజనీర్లు కోటేశ్వరరావు, రాంబాబు తో పాటు దేవస్థానం డి.ఇ.ఇ.లు మరియు ఎ.ఇ.ఇ.లు కమీషనర్ గారి వెంట ఉన్నారు. దసరా ఉత్సవాలు సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2 వరకు 11 రోజుల పాటు జరుగుతాయని ఆలయ ఈఓ వి.కె.శీనా నాయక్ తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రతి రోజు అన్ని దసరా పనులపై ప్రణాళిక ప్రకారము భక్తులకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రతిరోజూ దాదాపు 1 లక్ష మంది భక్తులు వస్తారని, మూల నక్షత్రం రోజు ఈ సంఖ్య 1.5 లక్షలకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. క్యూలైన్లు, లడ్డూ ప్రసాద వితరణ, అన్నప్రసాదం, తాగునీరు, పారిశు ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఈవో వివరించారు.

# ప్రతి పునరావస కేంద్రంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయాలి

### విజయవాడ నగరపాలక సంస్థ కమీషనర్ ధ్యానచంద్ర హెచ్ యం





విజయవాడ పశ్చిమ ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి) ప్రతి పునరావాస కేంద్రంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమీషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా ప్రకాశం బ్యారేజ్, హెచ్ బి కాలనీ, అజిత్ సింగనగర్ అన్న కాంటీన్, వన్ టౌన్ లో బ్రిడ్జ్ ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ వన్ టౌన్ లో– బ్రిడ్జ్ వద్ద ఉన్న గోడ ప్రమాదకరమైన స్థితిలో ఉందని ఇప్పటికే పలుమార్లు చెప్పినప్పటికీ అధికారులు ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకొని వెంటనే ఆ మరమ్మతులు చేపట్టాలని, ప్రజలకు ఎటువంటి ప్రమాదం జరగకుండా వెంటనే చర్యలు తీసుకునేలా ఇరిగేషన్ శాఖ వారితో మాట్లాడాలని వెంటనే మరమ్మతులు చేయించాలని కమీషనర్ అన్నారు.ప్రతి పునరావాస కేంద్రంలో కచ్చితంగా వైద్య శిబిరం, రిసెప్షన్ ఏర్పాటు చేయాలని, పునరావాస కేంద్రాలను ఆశ్రయించే ప్రజల నమోదును రిజిస్టర్ ఖచ్చితంగా పాటించాలని, పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండాలని, లైట్లు,ఫ్యాన్లు,ఎలక్ట్రిసిటీ సంబంధిత వసతుల్లో ఎటువంటి లోపం




ఉండరాదని అధికారులను ఆదేశించారు. కొత్త రాజ రాజేశ్వరి పేట కేర్ అండ్ షేర్ స్కూల్లో ఏర్పా టుచేసిన పున రావాస కేంద్రంలో ఉన్న ప్రజలకు ఉదయం టిఫిన్ కమిషనర్ ధ్యానచంద్ర అందించారు. గురువారం నగర పరిధిలోగల పునరావాస కేంద్రాలలో 660 మందికి ఆహార సౌకర్యం కల్పించారని అన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కొండవాలు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఎటువంటి ప్రమాదం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా వారిని సురక్షిత ప్రదేశాలకి తరలించాలని, నగరంలో ఉన్న 40 పునరావాస కేంద్రాలలో లోతట్టు, వరద ముంపు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలను వారి సమీపంలోని పునరావాస కేంద్రంలోకి తరలించి వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా సమయానికి అన్ని సౌకర్యాలతో, ఆహారంతో ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు.వరద నీరు లేబర్ కాలనీ నివాస స్థలాల్లో చేరుకున్న ప్రదేశాలలో వారికి ఇంటి వద్దనే ఆహారం కల్పించాలని అన్నారు.ఈ పర్యటనలో చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్న కుమార్, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జె. శ్రీనివాస్, వి.శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ బాబు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మహిళల సాధికారత కోసమే 'స్త్రీ శక్తి' పథకం అమలు : ఎంపీ కేశినేని శివనాథ్

- 'స్త్రీ శక్తి' పథకం ప్రారంభోత్సవ సభ ఏర్పాట్లు పరిశీలించిన ఎంపీ కేశినేని శివనాథ్
- పండిట్ నెహ్రూ బస్టాండ్ లో 'స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- వైసిపి అధికారంలోకి వస్తే ఏ పనులు చేయరనే గ్రహించి ప్రజలు 11 సీట్లకే పరిమితం చేశారు



విజయవాడ పశ్చిమ ఆగస్టు 14:(వార్తా ప్రభ ప్రతినిధి) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళల సాధికారత కోసమే ఆంధ్రప్రదేశ్‌లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే 'స్త్రీ శక్తి' పథకం ప్రారంభిస్తున్నారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ లో 'స్త్రీ శక్తి పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. ఇందుకోసం పండిట్ నెహ్రూ బస్టాండ్ లో జరుగుతున్న ఏర్పాట్లను గురువారం ఎంపీ కేశినేని శివనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ బస్టాండ్ లో 'స్త్రీ శక్తి' పథకం ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్న సభా ప్రాంగణంలో జరుగుతున్న పనులను ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ , ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, రాష్ట్ర నూర్ బాషా, దూదేకుల సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ నాగుల్ మీరా, మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు , విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు లతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి 'స్త్రీ శక్తి పథకం అమలు చేయనుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలోని మహిళలందరూ చాలా సంతోషంగా వున్నారని తెలిపారు. ఆగస్టు 15వ తేదీ రాష్ట్రంలో ఎక్కడ నుంచి ఎక్కడికైనా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చునన్నారు. . ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు ఎంతో మేలు కలిగిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమం, అభివృద్ధి రెండు సమపాళ్లలో ముందుకు తీసుకువెళు తున్నారని కొనియాడారు. సూపర్ సిక్స్ లోని హామీలను ఒక్కొక్కటిగా సీఎం చంద్రబాబు నెరవేర్చుకుంటూ వస్తున్నారన్నారు. ఫ్రీ బస్ స్కీం తో కర్ణాటక లో 23 శాతం మహిళ సాధికారత పెరిగిందన్నారు. ఏపీలో అంతకుమించి మహిళకు ఉపాధి, ఎంప్లాయి మెంట్ పెరుగుతుందన్నారు. 'స్త్రీ శక్తి పథకం వైసిపి నాయకులు చేస్తున్న ఆరోపణలను ఖండించారు. వారు చెయ్యరు..చేసే వాళ్లని చెయ్యనీరు అంటూ ఎద్దేవా చేశారు. వైసిపి నాయకులు అధికారంలో వస్తే ఏ పని చేయరని గ్రహించే ప్రజలు...వైసిపి ప్రతి పక్ష హోదా కూడా ఇవ్వకుండా 11 సీట్లకే పరిమితం చేశారన్నారు.

# కక్షిదారులు సౌలభ్యం కోసం ఈ సేవ కేంద్రాలు- జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.గోపి.

మచిలీపట్నం ఆగస్టు 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా న్యాయ వ్యవస్థలో మరింత వేగం పెంచేందుకు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కృష్ణా జిల్లాలో గురువారం విజయవాడలో 3 మచిలీపట్నంలో రెండు న్యాయ ఈ సేవ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కృష్ణా జిల్లా జడ్జి జి.గోపి తెలియజేశారు. మచిలీపట్నంలోని రెండు న్యాయ ఈ సేవ కేంద్రాలను జిల్లా జడ్జి గోపి గురువారం న్యాయమూర్తులు, న్యాయవాదులు న్యాయ శాఖ సిబ్బంది కక్షి దారులు పోలీసు సిబ్బంది సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి గోపి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో పైలెట్ ప్రాజెక్టుగా కృష్ణ గుంటూరు విశాఖపట్నం జిల్లాలలో ఈ సేవ కేంద్రాలు ప్రారంభించినట్లు తెలియజేశారు. ఈ సేవ కేంద్రాలలో ఉచితంగా కక్షిదారులకు న్యాయవాదులకు కేసుల పరిస్థితి, తదుపరి విచారణ తేదీలు ఇతర వివరాలను తెలియజేస్తారని తెలిపారు. ఆండ్రాయిడ్ మరియు ఐఎస్ కోసం ఈ కోర్టు యాప్ డౌన్లోడ్ చేయడం కూడా ఉచితంగా అందిస్తారని తెలియజేశారు. సెలవులో ఉన్న న్యాయమూర్తులు గురించి వివరాలను కూడా తెలియజేస్తారని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ హైకోర్టు మరియు సుప్రీంకోర్టు న్యాయ సేవాధికారి సంస్థల ఉచిత సేవలు ఏ విధంగా పొందాలి ప్రజలకు మార్గ నిర్దేశము ఈ సేవ కేంద్రాల ద్వారా అందుబాటులో తీసుకొస్తున్నట్టు తెలియజేశారు. మారుతున్న చట్టాల ప్రకారం వీడియో కాన్ఫరెన్స్ లు కోర్టు విచారణ ఏర్పాట్లు నిర్వహణ గురించి కూడా తెలియజేస్తారని, న్యాయపరమైన ఆదేశాలు తీర్పులు సాఫ్ట్ కాపీలను ఈమెయిల్ వాట్సాప్ అందుబాటులో ఉన్న ఇతర యాప్ ల ద్వారా ఉచితంగా అందించడం జరుగుతుందని తెలియజేశారు. న్యాయశాఖలో తర్ఫీదు పొందిన సిబ్బంది న్యాయ ఈ సేవా కేంద్రాలలో



అందుబాటులో ఉండే విధంగా రెండు ఈ సేవ కేంద్రలు పనిచేస్తాయని, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని కక్షిదారులు న్యాయవాదులు ఉపయోగించుకోవాలని జిల్లా జడ్జి గోపి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా మోక్షకోట్ జడ్జి గాజుల వెంకటేశ్వరరావు తొమ్మిదవ అదనపు జిల్లా జడ్జి, సీనియర్ సివిల్ జడ్జిలు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి. పోతురాజు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ,మాజీ జిల్లా ప్రభుత్వ న్యాయవాది గుమ్మడి సుబ్బారావు సీనియర్ న్యాయవాదులు శిర్వి శెట్టి నగధర్నాథ్, పుప్పాల కామేశ్వరరావు, పామర్తి వెంకటేశ్వరరావు, వేముల కోటేశ్వరరావు, జి రమణ, కేంద్ర ప్రభుత్వ న్యాయవాది సి.డి.ఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విజయ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ కి డాక్టరేట్ ప్రధానం



విజయవాడ పశ్చిమ ఆగస్టు 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)గన్నవరం నియోజకవర్గ పరిధిలోని స్థానిక సున్న గ్రామంలోని విజయ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ కి బి ఉదయ్ కుమార్ కి అన్నమలై యూనివర్సిటీ చిదంబరం (తమిళనాడు)వారు డాక్టరేట్ ప్రధానం చేశారు. ఉదయ్ కుమార్ "ఎఫెక్ట్ ఆఫ్ స్ట్రక్చర్ రెసిస్టెన్స్ ట్రైనింగ్ అండ్ ప్లేయోమెట్రిక్ ట్రైనింగ్ ఆన్ సెలెక్టెడ్ ఫిజికల్ అండ్ ఫిజియోలాజికల్ వేరియబుల్స్ అమౌంట్ త్రోవర్స్" అనే అంశంపై డాక్టర్ ఆర్ రతినకమలన్ ఆధ్వర్యంలో పరిశోధన చేసినందుకుగాను డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ శ్రీ ఎన్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల అధ్యాపకులను పరిశోధనల విషయాల్లో మేము ఎప్పుడూ వారికి సహకరిస్తూ వారి ఉన్నతికి తోడ్పడతామని తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బి ఉదయ్ కుమార్ ని అభినందించారు. డాక్టర్ బి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఈ పరిశోధన చేయడానికి సహకరించిన అందరికీ అధ్యాపకులకు సహచరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మెరుగైన వైద్యం కోసం ఎల్. ఓ.సీ అందజేత



విజయవాడ పశ్చిమ ఆగస్టు 14 :(వార్తా ప్రభ ప్రతినిధి) ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన ఎల్.ఓ.సి (లెటర్ ఆఫ్ క్రెడిట్) ను గురువారం,భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో 49 వ డివిజన్టీడీపీ అధ్యక్షులు బడుగు వెంకన్న, కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ,కూటమి నేతలతో కలిసిబాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. 49వ డివిజన్ జోడుబొమ్మల సెంటర్ కు చెందిన వేములపల్లి బాలాజీ (40) బ్రెయిన్ స్ట్రోక్ తో బాధపడుతు ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు . అతనికి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలుపగా 49 వ డివిజన్ బిజేపీ అధ్యక్షుడు కొమర కిరణ్ ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం కోసం దరఖాస్తు చేశారు.వారికి మంజూరైన రూ 5 లక్షల 80 వేల ఎల్.ఓ.సీ ను 49 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు బడుగు వెంకన్న కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కుటమినేతల తో కలిసి అందజేశారు. త్వరితగతిన ఎల్.ఓ.సి మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు మంగళ పురి మహేష్, మైనంపాటి రమేష్, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు కొల్లి దుర్గారావు, సప్పా శ్రీనివాస్ పాల్గొన్నారు..

## జాతీయ విద్యా విధానం 2020" పై అవగాహన ర్యాలీ.




మచిలీపట్నం ఆగస్టు 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)కృష్ణా విశ్వవిద్యాలయం లో, ఎన్ఈపి ఎస్ఏఏఆర్టి హెచ్ఐ సమన్వయకర్త డాక్టర్ సుశీల లంక ఆధ్వర్యంలో గురువారం "జాతీయ విద్యా విధానం 2020" పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థి సమాజంలో ఎన్ఈపి 2020 లక్ష్యాలు, ప్రాధాన్యం, దాని ప్రభావంపై అవగాహన కల్పించడమే ఈ ర్యాలీ ఉద్దేశ్యం. కార్యక్రమం ఎన్ఈపి 2020 ప్రమాణం (ప్లెడ్జ్)తో ప్రారంభమైంది. అనంతరం కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ తన ప్రసంగంలో ఎన్ఈపి 2020 ప్రధాన లక్ష్యాలను విద్యార్థులకు వివరిస్తూ, బహుళశాఖా విద్య (మల్టీడిసిప్లినరీ ఎడ్యుకేషన్), సమానత్వం (ఇంక్లుసివిటీ), సమాజానికి కలిగే ప్రయోజనాలు నైపుణ్యాభివృద్ధి (స్కిల్ డెవలప్మెంట్) పై ప్రత్యేకంగా దృష్టి సారించాలి అని అన్నారు.ర్యాలీ అనంతరం, ఉపకులపతి విద్యార్థులను ఈ అవగాహన ర్యాలీ ద్వారా నేర్చుకున్న అంశాలను పంచుకోవాలని ఆహ్వానించారు. విద్యార్థులు తమ అభిప్రాయాలను ఉత్సాహంగా వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మూడు అంగసంస్థల (కానిస్టిటుయెంట్ కళాశాలలు) విద్యార్థులు, ప్రిన్సిపాళ్లు అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థి సమన్వయకర్తలు రోహిత్, జెస్సికా, క్యాతి ఈ ర్యాలీ విజయవంతం కావడానికి సహకరించారు.

## దేవరకొండ వారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న దారపనేని



కనిగిరి ఆగస్టు 14 వార్తా ప్రభ ప్రతినిధికనిగిరి నియోజకవర్గం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ వాస్తవ్యులు దేవరకొండ చెన్నకేశవులు (మేస్త్రి) శ్రీమతి వెంకట లక్ష్మమ్మ దంపతుల కుమారుడు దేవరకొండ మోహనకృష్ణ శ్రీమతి సుమతి దంపతులు గురువారం నూతనంగా నిర్మించిన గృహంలో గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ గృహప్రవేశ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ పాల్గొని దేవరకొండ మోహన్ కృష్ణ దంపతులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ బాలయ్య, పోతయ్య, దేవరకొండ వెంకటసుబ్బమ్మ, కుమారి, యాదగిరి నాగేశ్వరరావు, సురేష్ దేవరకొండ వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత మెగా మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి

విజయవాడ పశ్చిమ ఆగస్టు 14 :(వార్తా ప్రభ ప్రతినిధి) 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో మెగా ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహిస్తున్నామని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు . సుజనా ఫౌండేషన్, మరియు శ్రీ భవాని హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపు ను ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రారంభిస్తారని అన్నారు..ఈ శిబిరంలో గుండె సమస్యలు , ఊపిరితిత్తుల సమస్యలు, ఎముకల సమస్యలు, నరముల సమస్యలు, కిడ్నీ సమస్యలు, బీపీ , షుగర్, గ్యాస్ట్రిక్ సమస్యలతో పాటు ఈ సీ జీ,2%ఞ% ఏకో లిపిడ్ ప్రొఫైల్ తదితర పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేయనున్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు.. మరిన్ని వివరములకు 9849082202 అనే నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

# కృష్ణానది పరివాహక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్త చర్యలు- ఇంచార్జ్ కలెక్టర్.

**మచిలీపట్నం ఆగస్టు 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రకాశం బ్యారేజీ లో వరద ఉధృతి అధికంగా ఉన్నందున జిల్లాలో కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లో అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ వారి చాంబర్ నుండి జిల్లా అధికారులు, క్షేత్రాధికారులతో వరద పరిస్థితులపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించి డివిజన్ల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రకాశం బ్యారేజ్ ఎగువన భారీ వర్షాల కారణంగా 5 లక్షల క్యూసెక్కులకు మించి వరద ప్రవాహం వస్తుందని, ఆ నీటిని బ్యారేజీ గేట్లు అన్ని ఎత్తి కృష్ణా నదిలోకి వదలడం జరిగిందన్నారు. ఇప్పటికే మొదటి స్థాయి ప్రమాద హెచ్చరిక జారీచేయడం జరిగిందని, మరో రెండు మూడు గంటలలో వరద ప్రవాహం పెరిగే అవకాశం ఉందని, 5.67 లక్షల క్యూసెక్కులు దాటితే రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని అధికారులు ముఖ్యంగా జలవనరులు, రెవిన్యూ, పోలీసు,రవాణా, మత్స్యశాఖ, పంచాయతీ రాజ్, రహదారులు భవనాలు, వ్యవసాయ తదితర శాఖల అధికారులు వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసుకుని తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు.ఇప్పటికే లంక గ్రామాలకు నీరు ఎక్కువగా చేరి ఉందని తెలుస్తోందన్నారు. ఎక్కడైనా రహదారులు తెగిపోయి ఉంటే వాటిని వెంటనే పునరుద్ధరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.అవసరమైనచోట్ల లోతట్టు ప్రాంత ప్రజలను ముఖ్యంగా గర్భవతులు, పాలిచ్చు తల్లులు, చిన్నారులు, వృద్ధులను, వైద్య సహాయం అత్యవసరంగా కావలసినవారిని ప్రత్యేక శ్రద్ధతో పునరావాస కేంద్రాలకు తరలించేందుకు కావలసిన పడవలను, ఇసుక మూటలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.పడవలను తీసుకొచ్చే ట్రక్కులను, ఆపరేటర్లను, క్రేన్లను రవాణా శాఖ, మత్స్యశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసే తీసుకురావాలన్నారు. ఎక్కడైనా రహదారులు



దెబ్బతిని రాకపోకలకు అంతరాయం కలిగితే, నిధులకు ఎలాంటి కొరత లేదని ముందు పునరుద్ధరణ పనులు తక్షణమే చేపట్టాలన్నారు. వివిధ శాఖల అధికారులు అందరూ ఒకే చోటికి వెళ్లకుండా అవసరమైన అన్ని ప్రాంతాలకు వెళ్లి అక్కడ సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో గ్రామ రెవెన్యూ అధికారులు చాలా అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు వరద అంచనా వేస్తూ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పునరావాస కేంద్రాల్లో ప్రజలకు కావలసిన ఆహారము, మంచినీరు, విద్యుత్తు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా పెనమలూరు, తోట్లవల్లూరు మండలాల పరిధిలో వరద ఉధృతి అధికంగా ఉన్నందున అక్కడ లోతట్టు ప్రాంత ప్రజలను తరలించే ఏర్పాట్లు వెంటనే చేపట్టాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలని కాకుండా అధికారులు అందరూ కలిసికట్టుగా సమన్వయంతో పనిచేసే వరద పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాల్లో పర్యటించి వరద పరిస్థితులను అంచనా వేసి ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కాజ్ వే గాని కిందిస్థాయి వంతెనలపై వరద నీటి ప్రవాహం ఉంటే ప్రజలు ఎవరూ దాటకుండా వీఆర్వోలను, పోలీసులను గట్టిగా నిఘా ఉంచి పర్యవేక్షించాలన్నారు.గుడివాడ ఆర్డీఓ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ బుడమేరు వరద ప్రవాహం నిలకడగా ఉందని ప్రస్తుతం డ్రైనేజీ, జల వనరుల శాఖ అధికారులతో మాట్లాడుతున్నామని ప్రస్తుతం 5000 క్యూసెక్కుల నీరు బుడమేరుకు వదిలారని ఇంకా 7వేలకు చేరుకోవచ్చున్నారు . కేసరపల్లి, నందివాడ పుట్టగుంట, ఉంగుటూరు మండలం ఇందుపల్లి వంతెనల వద్ద ఒక అడుగు తగ్గులో వరద నీరు ప్రవహిస్తుందని , ఇంకా ఉధృతి పెరిగితే అక్కడ పోలీసులను, వీఆర్వోలను ఉంచి ప్రజల రాకపోకలు జరగకుండా చూస్తామని కలెక్టర్కు వివరించారు.నాగాయలంక మండలంలో ఎదురు మొండి ం గొల్లమంద మధ్య రహదారి కొంత దెబ్బతిన్నట్లు సమాచారం వచ్చిందని, ఆ రహదారిని వెంటనే పునరుద్ధరించాలని ఇన్చార్జి కలెక్టర్ పంచాయతీరాజ్ ఎస్ ఈ రమణ రావును ఆదేశించారు. కోడూరు మండలంలో విశ్వనాథపురం వద్ద బలహీనంగా ఉన్న గేట్లను పటిష్టపరచాలన్నారు. ఎడ్లంక రహదారి తెగిపోయే అవకాశం ఉన్నందున దానిని వెంటనే పునరుద్ధరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం పెనమలూరులో 16 పడవలు, అవనిగడ్డలో 20 పడవలు సిద్ధంగా ఉన్నాయని మత్స్యశాఖ జేడీ నాగరాజ కలెక్టర్కు వివరించారు.ఈ టెలికాన్ కాన్ఫరెన్స్లో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, గుడివాడ, మచిలీపట్నం , ఉయ్యూరు ఆర్డిఓలు బాలసుబ్రమణ్యం, స్వాతి, హేళ షారోన్, పలువురు జిల్లా అధికారులు, తహసీల్దారులు, ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు తదితర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పి ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 14 (వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ(అటానమస్)లో గురువారం కళాశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరితంగానిర్వహించబడ్డాయి. విద్యార్థులు సాంప్రదాయ వేషధారణలో పాల్గొని, కళాశాల ప్రాంగణం నిండా పండుగ వాతావరణాన్నిఅలరించారు. కార్యక్రమంలో భాగంగా భరతనాట్యం, కోలాటం, శ్రీకృష్ణ గాథ వంటి సాంప్రదాయ నృత్య ప్రదర్శనలుఆకట్టుకున్నాయి. పాల్గొన్న విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ భక్తి, వినోదం కలగలిపిన అద్భుతమైన ప్రదర్శనలతోప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశారు. అలాగే పండుగ ప్రత్యేక ఆకర్షణగా ఉట్టి కొట్టుట ఆట నిర్వహించబడింది.విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఉట్టి పగలగొట్టే క్రమంలో కళాశాల ప్రాంగణం హర్షధ్వానాలతో మార్మోగింది.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శరవణ కుమార్ , ట్రెజరర్ ఖాజా రాఘవయ్య ,ఆయన సతీమణి శ్రీదేవి , జాయింట్ సెక్రటరీ గ్రంధి పవన్ కుమార్ , ముఖ్య అతిథులుగా హాజరై,విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “ఇలాంటి సాంప్రదాయ ఉత్సవాలు మన సంస్కృతిని కాపాడటమేకాకుండా, విద్యార్థుల్లో సామూహిక భావన, ఆనందాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.

## పవిత్ర కృష్ణమ్మకు శాంతి పూజలు







**విజయవాడ పశ్చిమ ఆగస్టు 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణానది వరదను పురస్కరించుకుని, వరద ప్రభావం నుండి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండాలని కృష్ణా పరివాహిక ప్రాంతాల్లో ప్రజల క్షేమం కోరుతూ శ్రీ కనకదుర్గమ్మ వారి తరపున కృష్ణానదికి గురువారం ప్రత్యేక పూజలు సుమంగళ ద్రవ్యాలు సమర్పించారు.వరద ఉధృతి శాంతించాలని గురువారం సాయంత్రం దేవస్థానం కార్యనిర్వహణ ాధికారి వి. కె. శీనానాయక్ దంపతులు నదీమతల్లికి కనక దుర్గమ్మ దేవస్థానం తరుపున ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ స్థానాచార్య శివ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పసుపు కుంకుమలు, గాజులు, వస్త్రాలు దుర్గమ్మ నుండి కృష్ణమ్మ కు సమర్పించారు.

## పెరికిడు గ్రామం లో శ్రీ చింతా సీతయ్య జూనియర్ కాలేజీలో మొక్కలు నాటే కార్యక్రమం



**హనుమాన్ జంక్షన్, ఆగస్టు 14(వార్తాప్రభ)** హైదరాబాద్ కి చెందిన మేడిది సుబ్బయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో గన్నవరం నియోజకవర్గం, బాపులపాడు మండలం, పెరికిడు గ్రామం లో చింతా సీతయ్య జూనియర్ కాలేజీలో పద్మవిభూషణ్, మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వారోత్సవాలు సందర్భంగా 50మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ నాయకులు గరికిపాటి శివశంకర్ మాట్లాడుతూ మేడిది సుబ్బయ్య ట్రస్ట్ చైర్మన్ మేడిది వెంకటేశ్వర్ రావు మన తెలుగు రాష్ట్రాల్లో అనాథాశ్రమాలకి, వృద్ధాశ్రమాలకు నిత్యావసర సరుకులు ఇవ్వటం, భోజనాలు ఏర్పాటు చేయడం, విద్యార్థులకు స్కాలర్షిప్ లు ఇవ్వటం, మొక్కలు నాటే కార్యక్రమాలు, బ్లడ్ డొనేషన్ క్యాంపులు పెట్టటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ సభ్యురాలు జింకా లలిత, తెలుగుదేశం నాయకులు గొట్టాపు ప్రవీణ్ కుమార్, సుంకర సాంబశివ రాయల్ , ముప్పా గిరి బాబు, బట్టు రత్న , సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# లిక్కర్ కేసులో జగన్ జైల్ కు వెళ్లడం ఖాయం

- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ మాజీ చైర్మన్ గోనె ప్రకాష్ రావు
- జగన్ ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని చెప్పడం హాస్యాస్పదం
- పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల పై జగన్ వ్యాఖ్యలకు గోనే ప్రకాష్‌రావు కౌంటర్
- తాడేపల్లి ఫ్యాలెస్ లో వందల వేల కోట్లు బంగారం, డబ్బు
- తనిఖీలు చేపట్టాలని ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి
- జగన్ అండ్ కో చెప్తున్నట్టు జెడ్పీటీసీ ఎలెక్షన్ రద్దు చేసే అవకాశం లేదు.
- విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో మీడియా సమావేశం

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దేశంలో సూట్ కేస్ కంపెనీలు పెట్టి దోచుకున్న ముఖ్యమంత్రులు వారి తనయులు చాలా మంది కటకటాలు లెక్కపెట్టారు. సూట్ కేస్ కంపెనీలు పెట్టి వందల కోట్లు డబ్బులు దోచుకున్న వైసిపి ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి ఆ కేసుతో పాటు, లిక్కర్ కేసులో జైలు వెళ్లడం ఖాయం. తాడేపల్లి ప్యాలెస్ లో తనిఖీలు నిర్వహిస్తే కొన్ని వందల కోట్లు విలువ చేసే బంగారం, డబ్బులు దొరుకుతాయి. తనిఖీలు చేపట్టాలని ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ మాజీ చైర్మన్ గోనె ప్రకాష్ రావు విజ్ఞప్తి చేశారు. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఎన్నికలపై వైసిపి ఎమ్మెల్యే వై.ఎస్.జగన్, ఎంపీ అవినాష్ రెడ్డి, వైసిసి నాయకుడు అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ మాజీ చైర్మన్ గోనె ప్రకాష్ రావు గురువారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల ఎన్నికలను కూటమి గెలచుకుంది.. వైసీపీ పులివెందులలో డిపాజిట్ కూడా కోల్పోయింది. ఏది ఏమైనా జగన్ అండ్ కో చెప్తున్నట్టు ఈ ఎలెక్షన్ ను రద్దు చేసే అవకాశం లేదన్నారు.జగన్ మోహన్ రెడ్డి భయస్తుడు.. సీబీఐ కు భయపడి తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు. జగన్ ను నమ్ముకొని లిక్కర్ స్కామ్ లో చాలా మంది జైలు పాలయ్యారు. జగన్ వైసిపి నాయకులను జైలు వెళ్లి పరామర్శిస్తున్నట్లు , లిక్కర్ స్కామ్ లో అరెస్ట్ అయిన అధికారులను ఎందుకు జైలు కు వెళ్లి కలవటం లేదో సమాధానం చెప్పాలన్నారు. లిక్కర్ స్కామ్ లో ఇంకా అరెస్ట్ లు జరుగుతాయి.. చివరకు లిక్కర్ కేసులో జగన్ జైల్ కు వెళ్లడం ఖాయమని తెల్చి చెప్పారు. పులివెందుల, ఒంటిమిట్ట లో జరిగిన జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి జగన్ ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని చెప్పడం హాస్యాస్పదంగా వుందన్నారు. రాష్ట్రంలో గత ఐదేళ్లలో ఎలాంటి పరిస్థితి ఉండేదో అందరికీ తెలుసునన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు అన్ని యూనానిమస్ అవ్వలేదా అంటూ వైసిపి నాయకులను ప్రశ్నించారు. గత 30 ఏళ్లలో పులివెందుల్లో ఎప్పుడూ ఎన్నికలు జరగలేదు... ఈసారి జరిగిన జెడ్పీటీసీ ఎన్నికల్లో 11 మంది నామినేషన్లు వేయటం జరిగిందన్నారు. ప్రతిపక్ష పార్టీ హోదా దక్కని వైసిపి ఎమ్మెల్యే జగన్ జరిగిన ఎన్నికలపై అవాకులు చవాకులు మాట్లాడడం చూస్తే దెయ్యాలు వేదాలు



వల్లించినట్లు వుందని ఎద్దేవా చేశారు. 2019 ఎన్నికల్లో వైసీపీ గెలవడానికి జగన్ తల్లి వై.ఎస్.విజయమ్మ, చెల్లి వై.ఎస్ షర్మిల కారణమన్నారు. వారి వల్లే జగన్ ముఖ్యమంత్రి అయ్యాడని, జగన్ వారిని కూడా మోసం చేయటం తో వారు ఈసారి సాయం చేయలేదన్నారు. పరదాలు కట్టుకొని తిరిగిన జగన్ కి బుద్ధి చెప్పే విధంగా వైసిపి ను 11 సీట్లకే ప్రజలు పరిమితం చేశారన్నారు. జగన్ చంద్రబాబుకు ఇదే ఆఖరి ఎలెక్షన్ అంటున్నాడు..ఆ తర్వాత తెలుగు దేశం పార్టీ వుండదా అంటూ ప్రశ్నించారు. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి చనిపోయిన తర్వాత నువ్వు ముఖ్యమంత్రి పదవి కోసం పోటీపడలేదా అంటూ అడిగారు. ఒకరి కోసం పార్టీలు ఎప్పుడు ఆగిపోవనే విషయాన్ని జగన్ తెలుసుకోవాలన్నారు. గతంలో నంద్యాల ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న చంద్రబాబును నడిరోడ్డు పై ఉరితీయాలి అని జగన్ మాట్లాడడం సరైనదా? అంటూ ప్రశ్నించటం తోపాటు , చంద్రబాబు నరకానికి పోతాడని జగన్ లా శాపాలు పెట్టే నాయకుడ్ని భారతీయ రాజకీయ చరిత్రలో తాను ఎప్పుడూ చూడలేదన్నారు. ఇలాంటి రాజకీయ చరిత్ర ఉన్న వైసీపీ నాయకులు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడం విడ్డూరంగా వుందన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు - మచిలీపట్నం ఆర్డిఓ

**మచిలీపట్నం ఆగస్టు 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్కానింగ్ కేంద్రాలలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని, దీనిని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మచిలీపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) కే స్వాతి హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్ లోని మచిలీపట్నం ఆర్టీవో ఛాంబర్ లో రెవెన్యూ డివిజనల్ అధికారి అధ్యక్షతన పిసిపిఎన్డిటి చట్టంపై ఉప జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్టీవో మాట్లాడుతూ మచిలీపట్నం డివిజన్ పరిధిలోని అన్ని స్కానింగ్ కేంద్రాలలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే వారిపై మాత్రమే కాకుండా అడిగినవారు, ప్రోత్సహించిన వారిపై సైతం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డివిజన్లో గల స్కానింగ్ కేంద్రాలన్నీ తప్పనిసరిగా నమోదు చేసుకొని ప్రతి ఐదు సంవత్సరములకు ఒకసారి రెన్యువల్ చేసుకోవాల్సిందిగా సూచించారు. ప్రతి స్కానింగ్ కేంద్రంలో ధరల పట్టిక, హెచ్చరిక బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. డివిజన్ లో అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించి చట్టాన్ని అతిక్రమించిన వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామన్నారు. జనాభాలో స్త్రీ పురుష లింగ నిష్పత్తులలో వ్యత్యాసం లేకుండా ప్రజల్లో క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం మచిలీపట్నం డివిజన్ పరిధిలో రిజిస్ట్రేషన్ కలిగిన స్కానింగ్ కేంద్రాలు మొత్తం 36 ఉండగా, వాటిలో



6 ప్రభుత్వ, 30 ప్రైవేట్ స్కానింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. డివిజన్ లో ప్రస్తుతం కొత్తగా స్కానింగ్ రిజిస్ట్రేషన్ కోసం 2 కేంద్రాలు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. సమావేశంలో కమిటీ సభ్యులు బందరు డీఎస్పీ చప్పిడి రాజా, జిల్లా రోగనిరోధక అధికారి డాక్టర్ ప్రేమచంద్, స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ఎం ధర్మతేజ, జిల్లా విస్తరణ మాస్ మీడియా అధికారి డిఎస్ నాగరత్నం, డివిజనల్ పౌర సంబంధాల అధికారి జి రాజేష్ పాల్గొన్నారు.

# బుడమేరుతో ఎలాంటి ప్రమాదం లేదు

- బుడమేరు పై అపోహలద్దు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ
- కొండపల్లిలో బుడమేరును పరిశీలించిన కలెక్టర్

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 14 (వార్తా ప్రభ ప్రతినిధి):** జిల్లా కలెక్టర్ లక్ష్మి శా గురువారం కొండపల్లి శాంతినగర్ వద్ద బుడమేరు కాల్వను పరిశీలించారు. కాల్వ ఉధృతి,గండ్ల వద్ద నిర్మించిన రిటైనింగ్ వాల్ ను పరిశీలించారు. అనంతరం ఇబ్రహీంపట్నం పవిత్ర సంఘం వద్ద కృష్ణానది వరద ఉధృతిని సమీక్షించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని, అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుడమేరు కాల్వపై ఎలాంటి అపోహదల వద్దని, ప్రస్తుతానికి బుడమేరు కాలువతో ఎలాంటి ప్రమాదం లేదని తెలిపారు. నదికి వెళ్లే మార్గాలు.. వాగులు, వంకల వద్ద వరద హెచ్చరిక బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని వాటిని ఎవరూ తొలగించకుండా చూడాలని ఆదేశించారు. వదంతులు వ్యాప్తి చేసే వారిపై గట్టి నిఘా పెట్టాలని సూచించారు.ఎలాంటి సమస్య ఉన్నా 91549 70454 కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్ కు కాల్ చేసి చెప్పేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.



## సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలోకొండ ప్రాంత వర్ష బాధిత కుటుంబాలకు బియ్యం అందజేత

*ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , కూటమి నేతలతో కలిసి టీడీపీ విజయవాడ పార్లమెంట్ ఎస్.సీ.సెల్ అధికార ప్రతినిధి చుక్కా నరేష్ అందజేత*



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి సుజనా ఫౌండేషన్ ద్వారా పేద ప్రజలకు చేయూతనిస్తున్నారని టీడీపీ ఎస్ సీ సెల్ అధికార ప్రతినిధి చుక్కా నరేష్ అన్నారు.ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో సుజనా ఫౌండేషన్ ద్వారా 46 వ డివిజన్ ఎస్. డీ. ఎ చర్చ్ కొండ ప్రాంత ప్రజలకు భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో బియ్యం అందించారు.గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు 46 వ డివిజన్ ఎస్. డీ .ఏ చర్చి వీధి లోని కొండ ప్రాంతంలో పిచ్చింగ్ జారి స్థానిక నివాసాల మీద పడ్డాయి.. వర్షాలు పడటంతో రోజువారి పనులను చేసుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికి బియ్యం అందజేయాలని ఎస్ సీ సెల్ అధికార ప్రతినిధి చుక్క నరేష్, సుజనా మిత్రా కోఆర్డినేటర్ సప్పా శ్రీనివాస్ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ దృష్టికి తీసుకెళ్లారు.సుజనా ఫౌండేషన్ ద్వారా ప్రత్తిపాటి శ్రీధర్ ఆరు కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 కే జీ ల చొప్పున 150 కేజీల బియ్యం అందించారు.. అడిగిన వెంటనే సాయం అందించిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు స్థానిక కొండ ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు మల్లేపు విజయలక్ష్మి,షేక్ సుభాని, షేక్ కరీముల్లా, బాదర్ల శివ, అవ్వారు బుల్లబ్బాయి, సుజనా మిత్ర కోఆర్డినేటర్లు కొల్లి దుర్గారావు , తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ ఎమ్ పి కేశినేని శివనాథ్( చిన్ని) ని మర్యాద పూర్వకంగా కలిసిన మరపిల్ల తిరుమలేష్



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ నగరాల సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన మరుపిల్ల తిరుమలేష్ విజయవాడ పార్లమెంటు సభ్యులు గురువారం కేశినేని శివనాథ్ (చిన్ని) ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగాకేసినేని శివ నాద్ ( చిన్ని ) మరుపిల్ల తిరుమలేష్ ని పుష్ప గుచ్చం ఇచ్చి దుశ్యాలువాతో సత్కరించారు. ఇకనుండి రాష్ట్రంలోని నగరాల కులస్తులకు మరింత అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారముకు ఎల్లవేళల కృషి చేయాలని దానికి మా ప్రభుత్వ సహకారం ఎల్లవేళలా ఉంటుందని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని నగరాల కుల పెద్దలు మరియు యువత పాల్గొని తిరుమలేష్ ని అభినందించారు. ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ తనకు ఈ అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, నారా లోకేష్ కి కొల్లు రవీంద్రకి సుజనా చౌదరి కి జీవితాంతం రుణపడి ఉంటానని అదేవిధంగా రాష్ట్రంలో గల నగర కులస్తులు అందరికీ అందుబాటులో ఉంటానన్నారు. ముఖ్యంగా పేద విద్యార్థి విద్యార్థులకు తమ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని తమ కార్పొరేషన్ ద్వారా నగరాల కులంలో వెనకబడిన పేద వారికి ప్రభుత్వ పథకాలన్నీ వారందరికీ చేరే విధంగా నా వంతు ప్రయత్నం చేస్తానని రాష్ట్రంలో గల అన్ని జిల్లా లు పర్యటించి వారి సమస్యలు తెలుసుకొని సమస్యలు పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగరాల కులస్తులు, యువత, టిడిపి నాయకులు,తిరుమలేష్ స్నేహితులు పాల్గొన్నారు.

## కృష్ణ నదీకి పెరిగిన వరద ఉధృతి

*నది తీర ప్రాంతాల వారిని తరలించేందుకు*
*పునరావాస కేంద్రాల ఏర్పాటు*
*పొంగిన ఏనుగడ్డ వాగు*
*దాములూరు, చిలుకూరు గ్రామాలకు*
*రాకపోకలు బంద్*



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 14(వార్తా ప్రభ ప్రతినిధి):**ఇటీవల చూసిన భారీ వర్షాలకు కృష్ణానది ఎగువ ప్రాజెక్టుల నుండి నీటిని విడుదల చేయడంతో కృష్ణానదికి వరద ఉద్ధృతి పెరిగింది. ఎగువ ప్రాజెక్టులండి సుమారు 3 లక్షలకు పైగా క్యూసెక్కుల నీరు విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. దీంతో నది తెర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు అధికారులు. వరద ఉధృతి మరింత పెరిగితే నది తీర ప్రాంతాల ప్రజలను తరలించేందుకు పశ్చిమ ఇబ్రహీంపట్నంలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు పరిస్థితి సంక్షిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రెండు రోజులే కురుస్తున్న భారీ వర్షాలకు పళ్ళు తోటి ప్రాంతాలు జలమయమయ్యాయి. ఇబ్రహీంపట్నంలోని ఖాజీ మన్యం, ఆంజనేయ నగర్ లలో వర్షం నీరు ఇళ్లలోకి చేరింది. లోతట్టు ప్రాంతాలను కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు పరిశీలించారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకుంటాం.

● జర్నలిస్టుల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేసిన ఏపీజేఎఫ్ నేతలు.
● అప్పటికప్పుడే వివిధ సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోమని అధికారులను ఆదేశించిన రాష్ట్ర సమాచార శాఖ మాత్యులు కోలుసు పార్థసారథి. ● మరికొన్ని దీర్ఘకాలిక సమస్యలను ముఖ్యమంత్రి తో మాట్లాడి వీలు ఉన్నంత తొందరలో పరిష్కరిస్తానని మంత్రి హామీ.



**అమరావతి, ఆగస్టు 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కోలుసు పార్థసారథి పేర్కొన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల జర్నలిస్టులు ఇప్పటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జర్నలిస్టుల సంక్షేమ పథకాలను తక్షణమే అమలు చేయాలని, ఆగస్టు 30 లోపల నూతన అక్రిడేషన్ మంజూరు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు పి శివ రాజేష్ నేతృత్వంలోనీ బృందం గురువారం సాయంత్రం సెక్రటేరియట్ లో మంత్రి పార్థసారధి కి వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టుల ఆరోగ్య బీమా పరిమితి రెండు లక్షల నుంచి పది లక్షలకు పెంచాలని, అదేవిధంగా జర్నలిస్టుల హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో చలామణి అయ్యేవిధంగా తాగా ఆదేశాలు ఇవ్వాలని వారు మంత్రిని కోరారు. చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వంలో ఏపీజేఎఫ్ చరవతో అమలులోకి వచ్చిన జర్నలిస్ట్ బీమా పథకాన్ని 10 లక్షలు నుంచి 20 లక్షలకు పెంచి తక్షణమే అమలు చేయాలని, 20 సంవత్సరాలు దాటిన పాత్రికేయులకు వివిధ రాష్ట్రాలలో అమలులో ఉన్న విధంగా 15,000 పెన్షన్ మంజూరు చేయాలని, జర్నలిస్టు వెల్ఫేర్ ఫండ్ కు 100 కోట్లు కేటాయించి పాత్రికేయ మిత్రులకు భరోసా కల్పించాలని, గత చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో జర్నలిస్టు వ్యవస్థలపై వచ్చిన జీవోను పున పరిశీలించి జర్నలిస్టుల ఇంటి నిర్మాణ కలను సాకారం చేయాలని, జర్నలిస్టులకు వేజ్ బోర్డుపై కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకునే విధంగా చూడాలని ఏపీజేఎఫ్ నేతలు మంత్రి నీ కోరారు. ఏపీజేఎఫ్ నేతలతో గంటకు పైగా సమావేశమైన మంత్రి వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించి జర్నలిస్టుల 10 లక్షల బీమా పథకం పై, అదేవిధంగా జర్నలిస్టుల హెల్త్ కార్డుల పరిమితి 20 లక్షలకు పెంపుపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. జర్నలిస్టుల పెన్షన్ ఇళ్ల నిర్మాణం పథకాలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టిలో ఉన్నాయని వాటిని అందించేందుకు కృషి చేస్తామని మంత్రి ఏపీజేఎఫ్ నేతలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీజేఎఫ్ రాష్ట్ర కోశాధికారి గాంధీ బాబు,ఏపీజేఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా విభాగం రాష్ట్ర అధ్యక్షులు మద్దినేని అనిల్, గౌరవాధ్యక్షుడు ఈశ్వర్, ఎపిజేఎఫ్ నాయకులు చక్రధర్, లిఖిత, సీనియర్ జర్నలిస్ట్ సంఘం నాయకులు ఏ.వి. శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులలో 30 ఏళ్ల తర్వాత ప్రజాస్వామ్యం గెలుపు

● వైసీపీకి డిపాజిట్లు గల్లంతు ● ఇప్పుడే ఎన్నికలు జరిగినా వైసిపి పతనం ఖాయం ● జగన్ ప్రవర్తనే అతని పతనానికి నాంది... ● టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్....



**అమరావతి ఆగస్టు 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పులివెందులలో కూటమి విజయం, కార్యకర్తలు సాధించిన ఘనవిజయమని, 30 ఏళ్ల తర్వాత పులివెందులలో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేసుకున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తెలిపారు. అమరావతిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఓటర్లు వైసీపీకి వ్యతిరేకంగా ఉన్నారని తెలిసి అడ్డుకోవాలని వైసిపి నేతలు చూశారని 30 ఏళ్ల తర్వాత పులివెందుల ప్రజలు ఓటర్లు స్వేచ్ఛగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఈ ఫలితాలతో జగన్ కన్ను విప్ప కలగాలని ఆయన తెలిపారు. 30 ఏళ్ల తర్వాత పులివెందులలో గెలిచిన ప్రజాస్వామ్యం మరి ఎప్పుడు పులివెందులలో ఎన్నికలు జరిగినా బెదిరింపులు, నిర్బంధాలు, ఏకగ్రీవాలు పోలింగ్ బూత్ అన్ని రక్తం మరకలతో నిండి ఉండేయని ఆయన తెలిపారు. నేడు ప్రజా ప్రభుత్వము ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య బద్ధంగా ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయని ఆయన తెలిపారు. పులివెందులలో స్వేచ్ఛగా విధులు నిర్వహించిన పోలీస్ వ్యవస్థ, ఎన్నికల కమిషన్ పై వైసీపీ నేతలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం నియమించిన ఎన్నికల కమిషన్ అధికారులే నేడు ఉప ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చిందన్న సంగతి వైసిపి నేతలు మరిచి ఇష్టమొచ్చినట్టు మాట్లాడటం సబాబు కాదన్నారు. పులివెందులలో ఉప ఎన్నికలు నిర్వహించాలని ఏ అధికారిని అయితే వైసిపి వాళ్ళు కోరారో ఆ అధికారి పైనే నేడు వైసిపి నేతలు కొందరు ఆరోపణలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. పులివెందులలో ఎస్ఈసీ రీ పోలింగ్ కు ఆదేశిస్తే, ఓడిపోతామని వైసిపి తెలిసి అది కూడా బాయ్ కట్ చేశారని ఆయన తెలిపారు. మూడున్నర దశాబ్దాలలో ఎన్నడూ లేని విధంగా ప్రశాంత వాతావరణంలో స్థానిక సంస్థ ఎన్నికలు ప్రక్రియ జరిగిందని, పెత్తందారుల అరాచకాలు నిలిచిన పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా మొట్టమొదటిసారిగా ఎన్నికలు నిర్వహించడం తాడేపల్లి పెద్దలకు నిద్ర కరువైందని ఏద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఎలక్షన్ లేవు, సెలక్షన్ లేవు మాత్రమేనని స్థానిక సంస్థలు నామినేషన్ వేసే పరిస్థితి కూడా గతంలో ఉండేది కాదని ఆయన తెలిపారు. వైసిపి హయాంలో ఎన్నికల పార్టీ లేదని నేడు కట్టుదిట్టమైన చర్యలతో పులివెందులలో 11 మంది ఒంటిమిట్టలో 11 మంది పోటీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఎవరైనా కానీ పోటీ చేసే స్వేచ్ఛాయుత వాతావరణంలో కూటమి ప్రభుత్వం కల్పించిందని ఆయన తెలిపారు. పులివెందులలో ప్రజలు సంతోషంగా మొట్టమొదటిసారిగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఆయన తెలిపారు. గతంలో ఓట్లు వెయ్యకపోతే బెదిరింపులు, సంక్షేమ పథకాలు రద్దు అక్రమకేసులు, దాడులు, దౌర్జన్యాలు ఉండేవని ఆయన తెలిపారు. నేడు రాజ్యాంగం ఇచ్చిన హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా కోటమీ ప్రభుత్వం ఏర్పాటు చేయటం జరిగిందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం పులివెందులలో అధికారులను, ప్రజలను భయపెట్టే మార్గాన్ని ఎంచుకున్నదని, వైసీపీకి ఓటు అనే ఆయుధంతో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ఆయన తెలిపారు. వైసీపీకి డిపాజిట్లు కూడా రాకుండా పులివెందులలో కూటమి గెలిచిందని జగన్ ప్రవర్తనే అతని పతనానికి నాంది అని ఇకపై పులివెందులలో రౌడీ రాజకీయాలు చెల్లవని ఆయన అన్నారు. ఇప్పుడు ఎన్నికలు జరిగినా వైసిపి గల్లంతు ఖాయమని ఆయన జోష్యం చెప్పారు. 30 ఏళ్లగా వైసిపి కుటుంబ పాలనలో ఆ ప్రాంత ప్రజలు నలిగిపోయారని పులివెందుల ప్రజల సంకెళ్లు తెంచుకొని ప్రజాస్వామ్య పాలనకు నాంది పలికారని పాతర్లరమేష్ తెలిపారు.

# బైపాస్ రోడ్డులో రెడ్ మిక్స్ తో గుంతలు పూడ్చివేత..



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 14( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు బైపాస్ రోడ్ లో భారీ వర్షాలకు రోడ్లు అస్తవ్యస్తమై నడవలేని పరిస్థితిలో ఉన్న గుంతలు ఉన్నరోడ్డును మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతా రామయ్య ఆధ్వర్యంలో మాదినేని విక్రమ్ పర్యవేక్షణలో రెండు ట్రాక్టర్ల 40 ఎం ఎం వెడ్ మిక్స్ వేసి జె.సి.బి తో చదును చేసినారు. రోడ్డు చదును చేయడంతో ఆ ప్రాంతవాసులు హర్ష%శీ% వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు నల్లపునేని కొండ గుగులోతు రమేష్ కర్లహరి వట్టెం రవీంద్ర గజ్జి శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మక సంస్థ ఏపీహెచ్ఎంఈఎల్

## ప్రపంచంతో పోటీపడాలి ప్రగతి సాధించాలి
## సంస్థ అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం
## తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
## ఆప్మెయిల్ సందర్శించిన మల్లు భట్టి విక్రమార్క



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 14(వార్తా ప్రభ ప్రతినిధి):**ప్రపంచంతో పోటీ పడే స్థాయికి ఏపీహెచ్ఎంఈఎల్ (ఆంధ్ర ప్రదేశ్ హెవీ మిషనరీ ఇంజనీరింగ్ లిమిటెడ్) ఎదగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ పట్టణానికి సమీపంలో ఉన్న ఇబ్రహీంపట్నంలోని సింగరేణి అనుబంధ సంస్థ అప్మెల్ ను సింగరేణి సిఎండి బలరాం తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులతో తదుపరి మీడియాతో



మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా కొత్త పరిశ్రమల విడిభాగాలు తయారీ, పాత విడిభాగాలను మరమ్మతు చేసి సరఫరా చేస్తున్న ఇంజనీరింగ్ సంస్థలకు అప్మెల్ కన్నా మించి మిషనరీ, మానవ వనరులు లేవని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సంస్థలో పనిచేసే అధికారులు, కార్మికులకు కావాల్సింది ఒక నిబద్ధత, ప్రపంచంతో పోటీ పడగలం అన్న ఆలోచన, ఉన్న వ్యవస్థను సక్రమంగా వాడుకోవడం ఎలా అన్న తపన ఉంటే చాలని, మనం కూడా ప్రపంచంతో పోటీ పడగలమని డిప్యూటీ సీఎం భరోసా కల్పించారు. ఈ సంస్థను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు త్వరలోనే ఒక కన్సల్టెన్సీ ని నియమిస్తాం వారు స్థానిక పరిస్థితులను అధ్యయనం చేసి నివేదిక ఇస్తారని తెలిపారు. ఆ నివేదిక ఆధారంగా ఏ తరహాలో ముందుకు పోవాలో ఆలోచన చేసి నిర్ణయం తీసుకుంటాం అన్నారు. అధికారులు, సిబ్బంది ఎంత బాగా పనిచేస్తే అంత బాగా లాభాలు సాధిస్తాం, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయి, రాష్ట్రాల ప్రగతికి దోహదపడవచ్చు అని తెలిపారు. సంస్థను, ఉన్న మిషనరీని పరిశుభ్రంగా ఉంచాలి, యంత్రాలకు ఓవరాలింగ్ చేయాలి, రంగులు వేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. పనిచేసే సిబ్బంది తప్పకుండా భద్రతా చర్యలు పాటించాలని ఆదేశించారు. ఈ సంస్థను భవిష్యత్తులో ఏ విధంగా అభివృద్ధి చేయాలని ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్మెయిల్ సిబ్బంది, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బోర్ర కిరణ్, కాంగ్రెస్ నాయకులు గొంది సురేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

## వరద బాధితులకు సహాయక చర్యలు ముమ్మరం



**ఇబ్రహీంపట్నం,ఆగస్టు 14(వార్తా ప్రభ ప్రతినిధి):**వరద బాధితులకు సహాయక చర్యలు ముమ్మరం చేసినట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వెల్లడించారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపట్నం ట్రక్ టెర్మినల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ గురువారం పరిశీలించారు. మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు. నాయకులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. పునరావాస ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కృష్ణానదికి వరద తీవ్రత నేపథ్యంలో లంక గ్రామాల ప్రజలను, పశువులను ఇక్కడికి తీసుకువచ్చి వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కృష్ణానది మధ్యలో చిన్నలంక, పెద్దలంక గ్రామాల్లో దాదాపు 200లకు పైగా కుటుంబాలు నివాసం ఉంటున్నాయన్నారు. వరద తగ్గుముఖం పట్టే వరకు వారికి ట్రక్ టెర్మినల్లో తాగునీరు, భోజనం, వసతి తదితర సౌకర్యాలు, వైద్య సదుపాయాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పశువులకు పశుగ్రాసం కూడా అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.ఎటువంటి అత్యవసర పరిస్థితిని అయినా సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. వరదలపై ముందుగానే ప్రజలను, అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి నష్టం జరగకుండా చూసినట్లు పేర్కొన్నారు. ఇదిలావుండగా వరదల నేపథ్యంలో మున్సిపాలిటీ పరిధిలో, గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు ముమ్మరంగా చేపట్టాలని ఆదేశించారు. అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తన, ఏఈ మౌస్మి, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్, ఇతర టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులలో టిడిపి విజయం జగన్ కు చెంపపెట్టు

## టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 14 (వార్తా ప్రభ ప్రతినిధి):**పులివెందుల ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల్లో ప్రజలు టిడిపి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించి జగన్ కు చెంపపెట్టు లాంటి తీర్పునిచ్చారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య అన్నారు గురువారం ఆయన ఇబ్రహీంపట్నం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గత 30 ఇళ్లలో ఎన్నడూ జరగనంత విధంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగాయని ప్రజల స్వచ్ఛందంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని అన్నారు. జడ్పిటిసి ఉప ఎన్నికల ఫలితాలు చూసి జగన్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు తిరస్కారాన్ని తట్టుకోలేని జగన్ సీఎం చంద్రబాబు నాయుడు పై శాపనార్థాలు పెడుతున్నారంటే జగన్ మానసిక స్థితి ఎలా ఉందో అర్థం అవుతుంది అన్నారు. ఇప్పటికైనా జగన్ బుద్ధి తెచ్చుకొని రాష్ట్ర అభివృద్ధి జరగకుండా చేస్తున్న తన కుయుక్తులు మానుకోవాలని జంపాల హితో పలికారు మంచి మెజార్టీతో గెలుపొందిన టిడిపి జెడ్పిటిసి లను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# పెనుగంచిప్రోలు లో స్మశాన వాటిక లేక ప్రజల ఇబ్బందులు.



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 14( వార్త ప్రభ)** ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు గ్రామంలో ఆఖరి మజిలీలో కూడా అవస్థలు. మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు, బంధువులకు తప్పని సర్కస్ ఫీట్స్. 18 వేల మంది జనాభా కలిగిన పెనుగంచిప్రోలు గ్రామంలో హిందువులకు స్మశాన వాటిక లేకపోవడం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. గ్రామంలో రోజుకి ఇద్దరు ముగ్గురు వ్యక్తులు వివిధ కారణాలతో మృతి చెందుతూ ఉంటారు. వీరికి అంత్యక్రియలు నిర్వహించేందుకు గ్రామంలో హిందూ స్మశాన వాటిక లేకపోవడంతో మున్నేటిలోని ఇసుక దిబ్బలలో మృతదేహాలకు అంత్యక్రియలు, కర్మకాండలు నిర్వహిస్తూ ఉంటారు.కాగా గత కొన్ని రోజులుగా ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా మున్నేటిలో భారీగా వరద వస్తుంది. దీంతో మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు, బంధువులు సర్కస్ ఫీట్స్ చేయవలసిందే.గ్రామంలో మంగళవారం ఒక వ్యక్తి చనిపోతే ఆయన మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు మున్నేటిలో ఇసుక దిబ్బల వద్ద అతి కష్టంపై కాజ్ వే పైనుంచి నిచ్చనలు ద్వారా మునేటిలో దిగి వరద నీటిలో మృతదేహాన్ని మోసుకుంటూ వెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు.ఈ సమయంలో మునేటికి వరద ప్రవాహం పెరిగితే వారి పరిస్థితి ఏమిటి అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గ్రామానికి గుడి, బడి, ఎంత ముఖ్యమో స్మశానం కూడా అంతే ముఖ్యమని గ్రహించి ఇప్పటికైనా వివిధ రాజకీయ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, అధికారులు స్పందించి గ్రామంలో హిందూ స్మశాన వాటిక ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# ఇంటింటికి జాతీయ జెండా పంపిణీ



**ఇబ్రహీంపట్నం,ఆగస్టు 14 (వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రధాని నరేంద్‌మోడీ పిలుపు మేరకు హార్ ఘర్ తిరంగా కార్యక్రమం లో భాగంగా కొండపల్లి మున్సిపాలిటీ లో 8 వ డివిజన్ లో ఇంటింటికి జాతీయ జండాలు పంపిణి చేశారు కొండపల్లి సీతారామయ్య బిజెపి అధ్యక్షురాలు మాధురి.ఈ కార్యక్రమం లో కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షురాలు తమ్మినేని మాధురి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలన్నది ప్రధానమంత్రి లక్ష్యమని దానిని ప్రతి ఒక్కరు పాటించాలని కోరుతూ ప్రతి ఇంటికి తిరిగి జాతీయ జెండాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు కూనల యుగంధర్, దాము భవాని,సీనియర్ నాయకులు రేగళ్ల రఘునాథ్ రెడ్డి, ట్రెజరర్ సనాపతి నాగమణి, సోషల్ మీడియా స్వాతి పాల్గున్నారు.

# అన్నదానం కూ 10 వేల 116/ రూ.విరాళం.



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 4( వార్త ప్రభ)** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం జరుగు అన్నదానం కూఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు గ్రామ వాస్తవ్యులు పిండిప్రోలు మహాలక్ష్మి శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నిత్య అన్నదాన పథకమునకు 10,116 రూపాయలు విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు,వారికి అర్చకులు పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేసినారు.

# అన్నదానం కూ 51వేల 116/ రూ . విరాళం.



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 14( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో జరుగు అన్నదానం కూ తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా తల్లాడ మండలం నారాయణపురం గ్రామ వాస్తవ్యులు వేమిరెడ్డి నరేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ అమ్మవారి దేవస్థానం నిత్య అన్నదాన పథకమునకు 51,116 రూపాయలు విరాళముగా ఆలయ అధికారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మర్రిబోయిన గోపి బాబు, ఆలయ ఇన్స్పెక్టర్లు బద్దుల కృష్ణమోహన్,తుంగ శశికపూర్ పాల్గొన్నారు,వారికి ఆలయ అర్చకులు వేదపండితుల చే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేశారు,

# పెనుగంచిప్రోలు మండలంలో పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు..



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 14( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు మండలం లోని అనిగండ్లపాడు,కూచి వాగు పొంగి పోర్లడం తో అనిగండ్ల పాడు నుండి శివాపురం కూ గుమ్మడి దుర్రు నుండి అనిగండ్ల పాడుకు అక్కడ నుండి పెనుగంచిప్రోలు కూ రాకపోకలు గురువారం మహ్నాధ్యానం వరకు నిలిచి పోయాయి, అలాగే గ్రామాలాల్లో ఉన్న 2 వేల ఎకరాలు వరి పంట పొలాలు నీట మునిగాయి,ఆదృశ్యాలు చూడడానికి చెరువులను తలపించే విధంగా కనిపిస్తున్నాయి.పంటలు నీట మునగటంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పంట పొలాలలో నీరు నిల్వ ఉంటే మొక్కలు చనిపోయే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# ప్రకటన

TO,
Kankara Somasekhara Reddy,
S/o. Anjaneya Prasada Reddy,
D.No.11-13-650/3/3, Flat No.35/W,
Haripuri Colony, Road No.3, LB Nagar,
Saroor Nagar, KV Ranga Reddy Dist.,
Telangana State. Aadhar No.2662 9664 5834

నా క్లయింట్ గంజల వెంకట నాగరాజు తండ్రి రామస్వామికి చెందిన కృష్ణాజిల్లా, మచిలీపట్నం, ఇనుగుదురుపేట, మున్సిపల్ వార్డు నెం. 29, బందరు ఈస్టు రెవెన్యూ సర్వే వార్డు నెం. 1రు లో ఆర్.ఎస్ నెం. 401రు దాఖలా చ.గ.4161లు లేక చ.మీ.3478.17ర్లు స్థలము అందు గల అసెస్మెంట్ నెం. 1070042361రు, డోరు నెం. 29/189-4-ఇ రుకు చెందిన డాబా, రేకుల షెడ్డు స్థిరాస్తి నా క్లయింట్ కు పార్టీషన్ దస్తావేజు రీత్యా సంక్రమించినది. సదరాస్తిని గురించి నా క్లయింట్ తరపున ఏజెంటుగా వ్యవహారములు నెరవేర్చుటకు మీ పేరుతో జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజును ది. 25-04-2025వ తేదీన వ్రాయించి, శ్రీ పటమట సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం, దస్తావేజు నెం. 6435 / 2025 రుగా రిజిస్ట్రేషన్ చేయడమైనది. నా క్లయింట్ యొక్క ఆరోగ్య స్థితి సరిగా లేనందున వారు సదరు ఆస్తిని మేనేజ్ చేయుటకు గవర్నమెంటు, ప్రైవేటు పనులకు తిరగలేక వారు అందుబాటులో లేక మీరు వారి తరపున ఏజెంటుగా వ్యవహరించి, వారు తరపున పనులు చేయుటకు జనరల్ పవర్ ఆఫ్ అటార్నీని రిజిష్టరు చేయడమైనది. మీ నుండి వారు ఎటువంటి నగదు రూపేణా ఏమియూ తీసుకొనియుండలేదు. మీరు ప్రస్తుతము దూర ప్రదేశములలో వుండియున్నారనియూ మీ ఆరోగ్య పరిస్థితి కూడా సరిగా లేదని మీ శ్రేయోభిలాషుల ద్వారా నా క్లయింట్ తెలుసుకొనియున్నారు. కావున మీకు నా క్లయింట్ యిచ్చిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీని సరిగా ఉపయోగించ లేని పరిస్థితిలో వున్నందున మీరు కూడా అందుబాటులో లేక పోవుట వలన వారి ఆస్తిపై వారు వేరే బ్యాంకులలో గానీ ఇతరత్రా అవసరాలకు ఉపయోగించలేక నిరుపయోగముగా వున్నారు. సదరు ఒరిజినల్ దస్తావేజు నా క్లయింట్ వద్దనే వుండియున్నది. ప్రస్తుతము నా క్లయింట్ అందుబాటులోనికి వచ్చినందున, సదరాస్తిని నా క్లయింట్ స్వయముగా మేనేజ్ మెంట్ చేసుకొనదలచి, సదరు నెం. 6435 / 2025 రు గల జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజును రద్దు పరచుచున్నట్లుగా మీకు తెలియపర్చుడమైనది.

ఇట్లు : **బెజవాడ రాజేష్**
అడ్వకేట్, మైలవరం

In the Court of the
VII Addl. Senior Civil Judge
At Vijayawada
E.P. No. 35/2025
In
O.S. No. 301/2023
Between :-
Bezawada Gabriel ... DHR
Vs
1. Balabadra Patruni Siva Prasad, S/o. Gurunadha Rao, Regd. G.P.A., G. Prajapathi Rao, S/o. Late Appa Rao, R/o. D.No.5-67-5/20, Brodipeta, Guntur.
2. G. Prajapathi Rao ... JDRs

పై నెంబరు Execution Petition లో Ist JDR కు CPC Or. 21 Rule 34 Notice నిమిత్తం ది. 25-08-2025 తేదికి వాయిదా అయి ఉన్నది. సదరు Ist JDR కు ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల వాయిదా రోజు ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెల్పుకొనవలయును. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

ఇట్లు
BEERAM SUBBA RAO
Advocate for DHR
Vijayawada.
13-08-2025

# వక్ఫ్ బోర్డు కౌన్సిల్ సభ్యునిగా కరీముల్లా నియామకం

● పార్టీ ప్రతిష్టతకు, వక్ఫ్ బోర్డ్ ఆస్తుల పరిరక్షణకు, ముస్లిం సామాజిక వర్గ అభివృద్ధికి కృషి చేస్తా ● సీనియర్ న్యాయవాది షేక్ కరిముల్లా



**నందిగామ,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** వక్ఫ్ బోర్డు తరఫున ఆంధ్రప్రదేశ్ హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులుగా తనను నియమించిన రాష్ట్ర ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వానికి పట్టణ ప్రముఖ న్యాయవాది, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి షేక్ కరీముల్లా తన కృతజ్ఞతలు తెలిపారు. గురువారం రాష్ట్ర వక్ఫ్ బోర్డు హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులుగా న్యాయవాది షేక్ కరిముల్ల ను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంగతి పాఠకులకు తెలిసినదే. ఈ సందర్భంగా కరీముల్లా మాట్లాడుతూ తనను కౌన్సిల్ సభ్యుని గా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,రాష్ట్ర న్యాయశాఖ మంత్రివర్యులు ఎం.డి ఫరూక్,విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని,జిల్లా పార్టీ అధ్యక్షులు కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం,మాజీ ఎమ్మెల్సీ షరీఫ్ మరియు నందిగామ,జగ్గయ్యపేట శాసనసభ్యులు తంగిరాల సౌమ్య,శ్రీ రామ్ తాతయ్య తదితరులకు తన కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీకి విధేయుడు నై ఉంటానని తెలిపారు. అదేవిధంగా బోర్డ్ తరపున స్టాండింగ్ కౌన్సిల్ సభ్యునిగా బోర్డు ఆస్తుల పరిరక్షణకు,ముస్లిం మైనార్టీల సామాజిక సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా కరీముల్లా తెలియజేశారు.

# టిడిపి కార్యాలయంలో కార్యకర్తల సంబరాలు



**కంకిపాడు,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కడప జిల్లాలో పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటిసి స్థానాలకు జరిగిన ఉప ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ జడ్పీటిసి అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలవడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, కూటమి ప్రతినిధులు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు చిట్టూరి నాగేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ పులి శ్రీనివాసరావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పులివెందుల ఎమ్మెల్యే నిరంకుశ పాలనకు స్వస్తి పలుకుతూ నియోజకవర్గం ప్రజలు ఇచ్చిన తీర్పు జగన్ కు చెంప పెట్టి అన్నారు. పులివెందుల్లో వైసిపి అభ్యర్థికి కనీసం డిపాజిట్ కూడా రాకపోవడం ప్రజలు ఎంత వ్యతిరేకత చూపిస్తున్నారు పులివెందులలో అర్థమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రతినిధులు బాజీ, ఏనుగు జయ, పచ్చిపాల రాజా, బాజీ, నన్న, జనసేన, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భయోత్పాతం నుంచి బయటపడ్డ పులివెందుల

-రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు



**కాకినాడ,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** పులివెందులలో మూడు దశాబ్దాల అప్రజాస్వామిక విధానాలకు అక్కడి ప్రజలు ముగింపు పలికారని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పేర్కొన్నారు. కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పిటీసీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ సాధించిన విజయం చారిత్రాత్మకమైనదని తెలిపారు. 30 సంవత్సరాలుగా వైఎస్ కుటుంబం పులివెందులపై ఆధిపత్యం కోసం సాగించిన ఆరాచకాలకు, భయోత్పాతానికి అక్కడి ప్రజలే బుద్ధి చెప్పడం ఆహ్వానించ దగ్గ పరిణామమని స్పష్టం చేశారు. ఈ జెడ్పిటిసి ఎన్నికలు చెడుపై మంచి సాధించిన విజయమని అభివర్ణించారు. విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు,డైనమిక్ నేత లోకేష్ మార్గదర్శకత్వంలో తెలుగుదేశం పార్టీ మున్ముందు ఇలాంటి మరెన్నో మైలు రాళ్లను అధిగమించగలదని ఆకాంక్షించారు. ఈ ఫలితాలు నవ్యాంధ్ర నిర్మాణానికి శుభ సంకేతాలని పేర్కొన్నారు.జెడ్పిటిసి ఎన్నికలలో వైఎస్సార్సీపి నేతలపై విజయం సాధించిన లతారెడ్డి,కృష్ణారెడ్డిలకు సానా సతీష్ బాబు అభినందనలు తెలిపారు.

# 10సమాచార హక్కు చట్టంపై పిఏసీఎస్ లో అవగాహన సదస్సు





**జి.కొండూరు,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలోని ది.ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్(పిఏసీఎస్) కార్యాలయంలో సమాచార హక్కు చట్టం (RTI Act) 2005 పై గురువారం అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. పిఏసీఎస్ సెక్రటరీ వి. నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఆ సంఘం చైర్ పర్సన్ పజ్జూరు శ్రీనివాసరావు సమాచార హక్కు చట్టం గురించి, ఈ చట్టం ద్వారా అందించే సేవలను ఎలా పొందాలి అనే అంశంపై రైతులకు అవగాహన కల్పించారు.రైతు సోదరులు సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాల న్నారు.సమాచార హక్కు వజ్రాయుధం లాంటిదని, ప్రభుత్వ శాఖల్లో ఉన్న సమాచారాన్ని సమాచార హక్కు చట్టం ద్వారా ఆ శాఖ అధికారులను అడిగి పొందవచ్చు అనీ, సహకార సంఘంలో కూడా అన్ని వివరాలను సహకార సంఘం రైతులకు అందిస్తుందని తెలిపారు. అనంతరం రైతులతో కలిసి అవగాహన ర్యాలీ చేపట్టడం జరిగింది.ఈ ర్యాలీలో జి.కొండూరు గ్రామం మాజీ సర్పంచ్ చందా చిన్ననాగయ్య, రైతులు, గ్రామస్తులు, పిఏసీఎస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసు కవాతు పరిశీలన



**కాకినాడ,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కాకినాడ జిల్లా పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు పోలీసు బలగాల స్వాతంత్ర దినోత్సవ కవాతు సాధన సన్నద్ధతను జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ పరిశీలన చేసినారు. పోలీసు బలగాల కవాతులో ఉన్న లోపాలను గుర్తించి సిబ్బందికి తెలియచేస్తూ రేపు జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుక రోజున బలగాలు మెరుగైన ప్రదర్శన ఇచ్చేలా ఈ వేడుకలో పాల్గొను ముఖ్య అతిథికి గౌరవ వందనం చేసే సమయంలో పాటించవలసిన నియమ నిబంధనల గురించి వివరించి స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో అతి ముఖ్యమైన పాత్ర పోలీస్ కవాతు అని జాతీయ పతాకానికి వందనం చేసే సమయంలో మైదానంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనలు, సలహాలు జిల్లా ఎస్పీ ఇచ్చారు.ఈ కవాతు పరిశీలనలో ఎస్పీ వెంట అదనపు ఎస్పీ పరిపాలన ఎంజెవి భాస్కర్, ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్. శ్రీనివాసరావు, ఎస్.బి. డిఎస్పి కేవీ. సత్యనారాయణ, పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు, పరేడ్ కమాండెంట్ ఏఆర్ డిఎస్పి శ్రీహరిరావు, ఆర్ఐ లు శ్రీ నరసింహ మూర్తి , వెంకటరావ్ లు ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కలియుగ శైవధామం లో ప్రత్యేక పూజలలో తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి



**విస్సన్నపేట,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని పుట్రేల గ్రామంలో శ్రీ ఉమాదేవి సమేత అంకేశ్వర స్వామి వారి ఆలయంలో శివ పరివార ప్రమాద గణములు శిఖర పునః ప్రతిష్ట పూజా కార్యక్రమాలలో తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ డైరెక్టర్ గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావులు పాల్గొన్నారు. తిరువూరు ఏఎంసీ మాజీ చైర్మన్ మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, డి దామోదర రెడ్డి, రామచంద్రారెడ్డి, పుట్రేల సర్పంచ్ స్వాతి, అక్షర విద్యాసంస్థల అధినేత ధనుంజయ్, కృష్ణారెడ్డి,మాజీ సర్పంచ్ ఎల్ వెంకటరత్నం తదితరులు భక్తిశ్రద్ధలతో పూజల నిర్వహించారు.

# 'శ్రీ అగస్త్య'లో అలరించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**కాకినాడ, ఆగష్టు 14 (వార్తాప్రభ) :** కాకినాడ శాంతినగర్ లో గల శ్రీ అగస్త్య వశిష్ట క్యాంపస్ లో గురువారం ఉదయం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అట్టహాసంగా ఆనందోత్సహాల నడుమ కోలాహలంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం విద్యార్థులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. శ్రీ అగస్త్య విద్యాసంస్థల సీనియర్ ఉద్యోగి అల్లుమల్లు ఏలియా, అకడమిక్ డైరెక్టర్ దొడ్డిపట్ల శ్రీ పల్లవి, ప్రిన్సిపాల్ వి.లక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ స్వాతి, బయాలజీ టీచర్ ఎస్.పద్మజ లు మాట్లాడారు. శ్రీ అగస్త్య విద్యాసంస్థల డైరెక్టర్ దొడ్డిపట్ల నాగేశ్వరరావు (డి.యన్.ఆర్) మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల్లో చిన్నతనం నుండే వాటిపట్ల అవగాహన కల్పించే నిమిత్తం ఇటువంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రవీంద్రభారతిలో కృష్ణాష్టమి వేడుకలు



**కాకినాడ,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** విద్యతో బాటు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేసే రవీంద్రభారతి పాఠశాలలో గురువారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాలబాలికలు గోపిక బాలకృష్ణుల వేషధారణలతో ఆహూతులను అలరించారు. సాంప్రదాయ కీర్తనలను ఆలపిస్తూ మనోహరంగా నృత్యాలు చేశారు. ప్రిన్సిపాల్ అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చిన్నారులను ఎంతగానో ఉత్తేజపరిచారు. డిఐ ఉత్తమ్ చంద్ కృష్ణాష్టమి ప్రాముఖ్యతను చిన్నారులతో పంచుకున్నారు.అనంతరం జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో సిజిఎం వసంత, ఏజిఎం వెంకటేష్, జీఎం రమ్య కరస్పాండెంట్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.2,00,116 విరాళం అందజేత



**అమరావతి,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** నరసరావుపేటకు చెందిన కాసా నాగేంద్రమ్మ అనే వృద్ధురాలు రాజధాని నిర్మాణానికి విరాళం అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని సచివాల యంలో కలిసి రూ.2,00,116 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా నాగేంద్రమ్మకు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, నేతలు ఉన్నారు.

# ముఖ్యమంత్రి చేతుల మీదుగా విజయవాడలో స్త్రీ శక్తి ప్రారంభం

● సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారథి



(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారథి తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో దాదాపు 50 శాతం మంది మహిళలే ఉన్నారని, వారి అభ్యున్నతిని, సంక్షేమాన్ని కాంక్షిస్తూ మరియు వారికి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా 'స్త్రీ శక్తి' పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ కానుకకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టనున్నారన్నారు. ఈ పథకం ద్వారా దాదాపు 2.50 కోట్ల మంది రాష్ట్ర మహిళలు రాష్ట్రంలోని 74 శాతం బస్సుల ద్వారా రాష్ట్రంలో ఎక్కడి నుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశం కలుగుచున్నదన్నారు. ఇందుకై రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.1,970 కోట్లు వెచ్చించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఈ పథకాన్ని విజయవంతంగా అమలు పర్చేందుకు డ్రైవర్లు మరియు కండక్టర్లకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుచున్నదన్నారు. ఉచిత ప్రయాణం సందర్భంగా ఉండే రద్దీ దృష్ట్యా ప్రయాణీకులతో మర్యాదపూర్వకంగా ఎటువంటి వాగ్వివాదాలకు అవకాశాలు ఇవ్వకుండా నడుచుకోవలసినదిగా సూచించడం జరుగుచున్నదన్నారు. టీమ్స్ ద్వారా "జీరో ఫేర్" టికెట్ ను ఏ విధంగా ఇవ్వాలో ట్రైనింగ్ ఇవ్వబడుచున్నదన్నారు. అన్ని టీమ్స్ లో సాఫ్ట్వేర్ అప్లోడ్ చేసి వాటిని ఏ విధంగా ఆపరేట్ చేయాలో తర్ఫీదు అందజేయడం జరుగుచున్నదని మంత్రి తెలిపారు. ఏపీ ఆర్టీసీకి మొత్తం 11,449 బస్సులు ఉన్నాయని, ఇందులో 8,458 బస్సులు (74%) - అంటే పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు , సిటీ ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్ మరియు మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సులలో ఈ ఉచిత ప్రయాణ పథకం అమలుకానున్నదని మంత్రి తెలిపారు. స్త్రీ శక్తి పథకాన్ని వినియోగించుకునే మహిళలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నివాసి అని తెలిపేందుకై ఆధార్ కార్డు, ఓటర్ ఐడీ కార్డు, రేషన్ కార్డు వంటి ప్రభుత్వ గుర్తింపు కార్డును చూపించాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు.

# కిసాన్ డ్రోన్ రైతు ఋణముల పంపిణీ



**కిర్లంపూడి ,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** కిర్లంపూడిమండలం ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, బూరుగుపూడి శాఖ, బ్రాంచ్ మేనేజర్ బాల ప్రభాకర్ అధ్యక్షుతన ,నాబార్డు డీడీఎం డాక్టర్ వై సోమ నాయుడు సారధ్యంలో శ్రీసత్య ఆగ్రో సిహెచసి గ్రూప్ రైతులకు కిసాన్ డ్రోన్ అందజేశారు. సుమారు రూ.9 లక్షల 80వేలు విలువ చేసే కిసాన్ డ్రోన్ ను 80శాతం ప్రభుత్వ సబ్సిసిడితో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు, బూరుగుపూడి శాఖ, వ్యవసాయ శాఖా సహకారంతో అందించింది.నూతన వ్యవసాయ యాంత్రీకరణతో రైతులు ముందుకు సాగాలని నాబార్డు డీడీఎం డాక్టర్ వై.సోమ నాయుడు అన్నారు. పాడి పశువులకు సంబంధించి డైరీ రంగాల్లో కూడ రైతులకు కొత్త స్కీములు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.బ్యాంకు రీజినల్ మేనేజర్ గంట శ్రీనివాస్ రావు మాట్లాడుతూ బ్యాంకు అన్ని రకముల వ్యవసాయ ,గృహ,వాణిజ్య ఋణములు,సోలార్ సబ్సిడీ ఋణములు ఇస్తుంది అని,ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు రీజినల్ స్టాఫ్ ఎం కెఎస్ శంకర్,మాధురి దేవి,కిర్లంపూడి వ్యవసాయ అధికారిణి నాగ సుధా మాధురి ఏఈవో సురేష్, పాల్గొన్నారు.గ్రామ పెద్దలు,బ్యాంకు ఖాతాదారులు,రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల "హర్ ఘర్ తిరంగా" ర్యాలీ..



**ఘంటసాల/అవనిగడ్డ,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** ఘంటసాల గ్రామంలోని వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఘంటసాల ప్రధాన రహదారిలో "హర్ ఘర్ తిరంగా" ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రాధోనోపాద్యాయులు డా. వి. సత్య ప్రియ లలిత, శాస్త్రవేత్తలు, కె. లహరి, జె. పద్మావతి ర్యాలీని వ్యవసాయ పరిశోధన స్తనం లో ప్రారంభించారు. విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు , సిబ్బంది తో కలిసి జలదీశ్వర స్వామి దేవాలయం వరకు ర్యాలీని నిర్వహించారు.

# తీరప్రాంతం అంతటా అప్రమత్తం



**అవనిగడ్డ,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** ప్రకాశం బ్యారేజి నుండి దిగువకు నీరు విడుదల చేయడంతో అవనిగడ్డ నియోజకవర్గంలో తీరప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.ఎప్పటికప్పుడు పరిస్థితిని గమనిస్తూ తీరప్రాంత వాసులకు బద్రతా సూచనలు తెలుపుతూ తీర ప్రాంతాన్ని అధికారులు తమ అధీనంలోకి తీసుకుంటున్నారు.ఇప్పటికే పలుమార్లు తీరప్రాంతంలో పర్యటించిన రెవెన్యూ, పోలీసు అధికారులు ఎక్కడికక్కడ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.ఎవరు నదిలోకి వెళ్ళకుండా చర్యలు తీసుకున్నారు.ఎటువంటి పరిస్థితి ఎదురైనా ప్రాణనష్టం కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు పూర్తి చేశారు.కంట్రోల్ రూం లు ఏర్పాటు చేసి గస్తీ ముమ్మరం చేశారు.అవసరమైతే పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి బాధితులను సురక్షిత ప్రాంతానికి తరలించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

# పక్షవాతం ఉన్న మహిళల కు సహకారం అందించిన మేడిది సుబ్బయ్య ట్రస్ట్



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా బాపులపాడు మండలం పెరికీడు గ్రామానికి చెందిన పడాలి సింహాచలం అనే మహిళకు పుట్టకనుంచి పక్షవాతం జబ్బుతో బాధపడుతుంది. 35 సంవత్సరాలుగా నడవడం మాట్లాడటం రాదు. ఆ మహిళ కు సంబంధించి అన్ని పనులు నిరుపేద కుటుంబానికి చెందిన వృద్ధులైన ఆ మహిళ తల్లిదండ్రులు పడాలి కామయ్య సాయమ్మ చేస్తుంటారు. వారి ఆర్థిక ఇబ్బంది తెలిసిన తెలుగుదేశం నాయకులు గొట్టాపు ప్రవీణ్ కుమార్, హైదరాబాద్ చెందిన మేడిది సుబ్బయ్య ట్రస్ట్ చైర్మన్ ఎం వెంకటేశ్వర్లు కు వివరించగా నిత్యవసర వస్తువులు అందించడంతో పాటు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మేడిది సుబ్బయ్య ట్రస్ట్ చైర్మన్ ఎం వెంకటేశ్వరావు, ట్రస్ట్ సభ్యురాలు జింక లలిత , రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు సుంకర సాంబశివ రాయల్ , తెలుగుదేశం నాయకులు గొట్టాపు ప్రవీణ్ కుమార్, ముప్పా గిరిబాబు ,కానుమోలు గ్రంధాలయ పాలకులు షేక్ రహీం తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుక శుభాకాంక్షలతో.....
-సీనియర్ సబ్ ఎడిటర్ : ఎం.ప్రభాకరరావు


## వార్తాప్రభ కు వార్షికోత్సవ శుభాకాంక్షలతో

Rotary | Rotary Club of Gudivada | UNITE FOR GOOD

గుడివాడ పుర ప్రజలకు రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ (ESTD 1958) వారి 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

యలమంచిలి నాగేశ్వరరావు, అధ్యక్షులు
గుళ్లపల్లి కిరణ్‌బాబు, కార్యదర్శి
తుమ్మల శివాజీ కుటుంబరావు, ఉపాధ్యక్షులు
గవర్నేని బాబుశ్రీకర్, కౌన్సిలర్
డా. పొట్లూరి విశ్వేశ్వరరావు, కౌన్సిలర్
ముళ్లపూడి రమణమూర్తి, అసిస్టెంట్ గవర్నర్

## శుభాకాంక్షలతో..

మండల విద్యా వనరుల కేంద్రం - జి కొండూరు మండలం, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్

స్వాతంత్ర్య సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఆకాంక్షిస్తూ.. జి కొండూరు మండల ప్రజలందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

M.VEERASWAMI
MEO
జి కొండూరు. సెల్ నెం : 9492715514

## స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..

ప్రజల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలిచిన "వార్తాప్రభ" నిత్యనూతనంగా వెలుగొందాలని ఆశిస్తూ... మిత్రులకు, శ్రేయోభిలాషులకు 24వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..
మరియు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..

రావి పెంచలరెడ్డి
మాజీ ఎంపీపీ & జిల్లా టీడీపీ పార్లమెంటరీ సెక్రటరీ
చేజర్ల, నెల్లూరు జిల్లా

అరవ గోపిరెడ్డి
చైర్మన్
చేజర్ల పెద్ద చెరువు, చేజర్ల మండలం

రావి లక్ష్మీనరసారెడ్డి
మాజీ సర్పంచ్ & మండల టీడీపీ సీనియర్ నాయకులు...
చేజర్ల మండలం

రావి కృష్ణారెడ్డి
టిడిపి నాయకులు
చేజర్ల గ్రామం

## 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..

ప్రజల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలిచిన "వార్తాప్రభ" నిత్యనూతనంగా వెలుగొందాలని ఆశిస్తూ... మిత్రులకు, శ్రేయోభిలాషులకు 24వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..
మరియు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..

ఆనం రామనారాయణ రెడ్డి
రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

షేక్ సిరాజుద్దీన్
అధ్యక్షులు : తెలుగుదేశం
చేజర్ల మండలం

సెల్మా షిరీన్ షేక్
మాజీ జెడ్పిటిసి
చేజర్ల మండలం, నెల్లూరు జిల్లా

తాళ్ళూరి గిరి నాయుడు
మేనేజింగ్ డైరెక్టర్ : కిమ్స్, నెల్లూరు హాస్పిటల్,
నెల్లూరు & తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు

## స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..

ప్రజల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలిచిన "వార్తాప్రభ" నిత్యనూతనంగా వెలుగొందాలని ఆశిస్తూ... మిత్రులకు, శ్రేయోభిలాషులకు 24వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..
మరియు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..

APCPDCL
MACHILIPATNAM DIVISION

ఎం.సత్యానందం
S.E. APCPDCL, Krishna

జి.గోవిందరావు
E.E.
మచిలీపట్నం డివిజన్

ఎం.శ్రీనివాసులు
Dy. E.E.
మచిలీపట్నం టౌన్

కె.రామకృష్ణ
Dy. E.E.
మచిలీపట్నం రూరల్

సిహెచ్.ఆర్.కె.మాణిక్యాలరావు
Dy. E.E.
పెడన

కె.సుందరరావు
Dy. E.E.
పామర్రు

బి.వి.సుధాకర్
E.E. టెక్నికల్
మచిలీపట్నం

మరియు కార్యాలయ సిబ్బంది

## శుభాకాంక్షలతో..

15 AUGUST

మాతృభూమి కోసం తన ధన మాన, ప్రాణాలను త్యాగం చేసిన భారతమాత ముద్దు బిడ్డలకు వందనం, అభివందనం..
79 వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

డా॥ యస్. లిల్లెమ్మ గారు
గవర్నమెంట్ రిటైర్డ్ టీచర్
విశ్వ జ్యోతి స్వచ్ఛంద సేవా సంస్థ "మానవ సేవే మాధవసేవ"
మదర్ థెరిస్సా గణపవరం గ్రామం, మైలవరం మండలం. ఎన్టీఆర్ జిల్లా
రిజిస్టర్ నెం : 9/2025

## స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..

ప్రజల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలిచిన "వార్తాప్రభ" నిత్యనూతనంగా వెలుగొందాలని ఆశిస్తూ... మిత్రులకు, శ్రేయోభిలాషులకు 24వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..
మరియు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..

కుంకు బాలయ్య నాయుడు
ఎగ్జిక్యూటివ్ మెంబర్
ఏపీ కిసాన్ మోర్చా,
చేజర్ల మండలం.
నెల్లూరు జిల్లా


ఆది రెడ్డి మస్తాన్ రెడ్డి
బిజెపి మండల ఉపాధ్యక్షులు
చేజర్ల మండలం

మదమంచి ఆంజనేయులు
బిజెపి నాయకులు
వావిలేరు,
చేజర్ల మండలం

లాలి వెంకట యాదవ్
మండల బిజెపి ప్రధాన కార్యదర్శి
చేజర్ల మండలం

# అలసత్వం వద్దు అప్రమత్తంగా ఉండండి

● జనంలో ఉన్న అపోహలు తొలగించాలి ● వెలగలేరు రెగ్యులేటర్ వద్ద వరద ఉధృతిని ఎప్పటికప్పుడు అంచనా వేసి తెలియజేయండి ● పునరావాస కేంద్రాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేసుకోవాలి ● ప్రత్యేక బృందాలు ఎప్పటికప్పుడు అర్బన్ వార్డుల్లో పరిస్థితిని వివరిస్తూ నివేదికలు పంపాలి ● ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా ఆయా నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించాలి ● నదికి వెళ్లే మార్గాలు,వాగులు,వంకల వద్ద వరద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి ● కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్ 91549 70454 ● కు కాల్ చేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలి ● విజయవాడ నగర పరిధిలోని వివిధ ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ విస్తృత పర్యటన







**జి.కొండూరు,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ వద్ద నిఘా బృందాలు అలసత్వం లేకుండా అప్రమత్తం గా ఉండాలని,జనంలో ఉన్న అపోహలు తొలగించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అధికారులకు ఆదేశించారు.జి.కొండూరు మండలంలోని వెలగలేరు రెగ్యులేటర్ ను గురువారం ఉదయం పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఏ.కొండూరు,మైలవరం,జి.కొండూరు మండలాలు పరిసర ప్రాంతాల నుంచి ఎన్ని వందల క్యూసెక్కు ల నీరు బుడమేరుకు వస్తుంది బుడమేరు డైవర్షన్ ఛానల్ ద్వారా ఎంతమేరా నీరు వెళుతుందో సంబంధిత శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం 3000 వేల క్యూసెక్కుల నీరు బుడమేరు ద్వారా ప్రవహిస్తోంద ని ఏఈ వెంకటేష్ కలెక్టర్ లక్ష్మీశ కు వివరించారు. అలాగే విజయవాడ నగర పరిధిలోని వివిధ ప్రాంతాల్లో కలెక్టర్ డా.జి.లక్ష్మీశ విస్తృతంగా పర్యటించారు. సత్యనారాయణపురం, ఎర్రకట్ట, ముత్యాలంపాడు తదితర ప్రాంతాలను సందర్శించారు.వర్షపు నీరు చేరిన ప్రాంతాలను పరిశీలించి యుద్ధప్రాతిపదికన నీరు ఎక్కడా నిలవకుండా తగిన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. వివిధ చోట్ల ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలు, వాటిలో సౌకర్యాలను పరిశీలించారు. ముందు జాగ్రత్తగా పునరావాస కేంద్రాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేసుకోవాలని ఎవరికీ ఎక్కడా ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. విజయవాడ అర్బన్ పరిధిలో ప్రతి వార్డుకు నియమించిన ప్రత్యేక బృందాలు ఎప్పటికప్పుడు వార్డులో పరిస్థితిని వివరిస్తూ నివేదికలు పంపాలని ఆదేశించారు.నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా ఆయా నియోజకవర్గా ల్లో విస్తృతంగా పర్యటించాలన్నారు.నదికి వెళ్లే మార్గాలు,వాగులు, వంకల వద్ద వరద హెచ్చరిక బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, వాటిని ఎవరూ తొలగించకుండా చూడాలని అధికారులకు సూచించారు. వదంతులు వ్యాప్తి చేసే వారిపై గట్టి నిఘా పెట్టాలని అన్నారు.ఎలాంటి సమస్య ఉన్నా 91549 70454 కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్ కు కాల్ చేసి చెప్పేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు అధికారులను ఆదేశించారు.ఇబ్రహీంపట్నం ఫెర్రీ పాయింట్, పవిత్ర సంగమం తదితర ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటించి పరిస్థితిని అధికారులతో సమీక్షించారు. ఆయా ప్రాంతాల నుంచే అధికారులకు ఆదేశాలిచ్చారు.

# కక్షిదారులు, న్యాయవాదుల సౌలభ్యం కోసం ఈ సేవ కేంద్రాలు

## -కృష్ణా జిల్లా జడ్జి శ్రీ జి.గోపి






**మచిలీపట్నం,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా న్యాయ వ్యవస్థలో మరింత వేగం పెంచేందుకు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కృష్ణా జిల్లాలో గురువారం విజయవాడలో 3, మచిలీపట్నంలో రెండు న్యాయ ఈ సేవ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు గౌరవ కృష్ణా జిల్లా జడ్జి శ్రీ జి.గోపి తెలియజేశారు. మచిలీపట్నంలోని రెండు న్యాయ ఈ సేవ కేంద్రాలను జిల్లా జడ్జి గోపి గురువారం న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయ శాఖ సిబ్బంది, కక్షి దారులు, పోలీసు సిబ్బంది సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌరవ జిల్లా జడ్జి శ్రీ గోపి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో పైలెట్ ప్రాజెక్టుగా కృష్ణ గుంటూరు విశాఖపట్నం జిల్లాలలో ఈ సేవ కేంద్రాలు ప్రారంభించినట్లు తెలియజేశారు. ఈ సేవ కేంద్రాలలో ఉచితంగా కక్షిదారులకు న్యాయవాదులకు కేసుల పరిస్థితి, తదుపరి విచారణ తేదీలు ఇతర వివరాలను తెలియజేస్తారని తెలిపారు. ఆండ్రాయిడ్ మరియు ఐఓఎస్ కోసం ఈ కోర్టు యాప్ డౌన్లోడ్ చేయడం కూడా ఉచితంగా అందిస్తారని తెలియజేశారు. సెలవులో ఉన్న న్యాయమూర్తులు గురించి వివరాలను కూడా తెలియజేస్తారని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ హైకోర్టు మరియు సుప్రీంకోర్టు న్యాయ సేవాధికారి సంస్థల ఉచిత సేవలు ఏ విధంగా పొందాలి, ప్రజలకు మార్గ నిర్దేశము ఈ సేవ కేంద్రాల ద్వారా అందుబాటులో తీసుకొస్తున్నట్టు తెలియజేశారు. మారుతున్న చట్టాల ప్రకారం వీడియో కాన్ఫరెన్స్ లు కోర్టు విచారణ ఏర్పాట్లు నిర్వహణ గురించి కూడా తెలియజేస్తారని, న్యాయపరమైన ఆదేశాలు తీర్పులు సాఫ్ట్ కాపీలను ఈమెయిల్ వాట్సాప్ అందుబాటులో ఉన్న ఇతర యాప్ ల ద్వారా ఉచితంగా అందించడం జరుగుతుందని తెలియజేశారు. న్యాయశాఖలో తర్ఫీదు పొందిన సిబ్బంది న్యాయ ఈ సేవా కేంద్రాలలో అందుబాటులో ఉండే విధంగా రెండు ఈ సేవ కేంద్రలు పనిచేస్తాయని, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని కక్షిదారులు న్యాయవాదులు ఉపయోగించుకోవాలని గౌరవ జిల్లా జడ్జి గోపి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి. పోతురాజు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ,మాజీ జిల్లా ప్రభుత్వా న్యాయవాది గుమ్మడి సుబ్బారావు, సీనియర్ న్యాయవాదులు శిర్విశెట్టి నగధర్నాథ్, పుప్పాల కామేశ్వరరావు, పామర్తి వెంకటేశ్వరరావు, వేముల కోటేశ్వరరావు, జి రమణ, కేంద్ర ప్రభుత్వ న్యాయవాది సి.డి.ఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులలో విజయం పట్ల గూడూరు టీడీపీ హర్షం



**పెడన,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** కడప జిల్లా పులివెందుల ఒంటిమిట్ట జడ్పిటిసి అభ్యర్థులుగా టిడిపి అభ్యర్థులు మా రెడ్డి లతా రెడ్డి ముద్దు కృష్ణమారెడ్డిలు విజయం సాధించడం పట్ల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గూడూరు ప్రధాన సెంటర్లో బాణసంచాలు కాల్చి మిఠాయిలు పంచి టిడిపి శ్రేణులు కూటమి నాయకులు సంబరాలు చేసుకున్నారు, ఈ సందర్భంగా డిసి చైర్మన్ పోతన స్వామి మాట్లాడుతూ 40 సంవత్సరాల నిరంకుశ చరిత్ర కు చరమగీతం పాడి ప్రజాస్వామ్యానికి ఊపిరి పోసి గత 40 సంవత్సరాలుగా పౌర స్వేచ్ఛ ను కాలరాస్తూ దౌర్జన్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ లేకుండా ఏకగ్రీవం చేసుకుంటు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ వచ్చిన వారిని చిత్తు చిత్తుగా ఓడించిన ఘనత తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మారెడ్డి లత రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు రాష్ట్ర తెలుగు య-వత కార్యదర్శి ఎన్ బేగ్, జనసేన నాయకులు పోతన రామోజీ మాట్లాడుతూ స్వచ్ఛందంగా ఓటరు కేంద్రాలకు తరలివచ్చి కూటమి ప్రభుత్వానికి ఓటు వేసి విజయనం దించిన పులివెందుల ఒంటిమిట్ట మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సూరారపు ఆంజనేయులు పోతుల రాము మునగాల భాస్కర్ బొర్రా శ్రీను కటకం నాగమల్లేశ్వరరావు రాజా బాబు చింతగుంట కృష్ణ బేతాళ స్వామి పోతన రంగ చిన్నం వెంకటేశ్వరరావు బూరగడ్డ సాంబ రావి సత్యనారాయణ అట్లూరి శ్రీను మాకి నుల్లా శీలం సునీల్ పోతన పుల్లయ్య దావు నాని నలిగిరి కిరణ్ జున్ను జగన్ అంకెం రవి దోమతోటి సుధాకర్ ఎండీ ఖాజా కొలూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# నీట్ ర్యాంక్ సాధించిన దివ్యాంగ విద్యార్థికి అండగా నిలిచిన మంత్రి నారా లోకేష్

● ఇంటర్ లో ఇంగ్లీష్ సబ్జెక్ట్ కు మినహాయింపు పొందిన హరిహర బ్రహ్మారెడ్డి ● నీట్ లో తప్పనిసరి కావడంతో మంత్రి నారా లోకేష్ ను ఆశ్రయించిన విద్యార్థి ● ప్రత్యేక జీవో ద్వారా మెడికల్ సీటుకు మార్గం సుగమం చేసిన మంత్రి లోకేష్ ● మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపిన తిరుపతికి చెందిన దివ్యాంగ విద్యార్థి



**అమరావతి,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** గతంలో ఐఐటీ, ఎన్ఐటీ ర్యాంకర్లకు ఇంటర్ మార్కుల మెమో విషయంలో తలెత్తిన ఇబ్బందులపై తక్షణమే స్పందించి 25 మంది దివ్యాంగ విద్యార్థుల భవిష్యత్ కాపాడిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నేడు నీట్ ర్యాంకర్ కు అండగా నిలిచారు. తిరుపతికి చెందిన దివ్యాంగ విద్యార్థి దాసారెడ్డి హరిహర బ్రహ్మారెడ్డి ఇంటర్ బైపీసీ ఇంగ్లీష్ మీడియంలో చదివాడు. అయితే దివ్యాంగ విద్యార్థులకు ఇంటర్ లో ఫస్ట్ లేదా సెకెండ్ లాంగ్వేజ్ కింద ఇంగ్లీష్ ఎంచుకోకుండా మినహాయింపు ఉంది. వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయస్థాయిలో నిర్వహించిన నీట్ యూజీ పరీక్షా ఫలితాల్లో దివ్యాంగ కేటగిరీలో 1174వ ర్యాంక్ సాధించిన హరిహర బ్రహ్మారెడ్డికి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు లభించే అవకాశం ఉంది. ఈ నెల 19న కౌన్సిలింగ్ కు హాజరుకావాల్సి ఉంది. అయితే నీట్ నిబంధనల ప్రకారం ఇంటర్ లో తప్పనిసరిగా ఇంగ్లీష్ ను ఫస్ట్ లేదా సెకెండ్ లాంగ్వేజ్ గా ఎంచుకోవాలి. ఇంటర్ మార్కుల మెమోలో ఫస్ట్ లాంగ్వేజ్ అనే కాలమ్ వద్ద '%జు%' (ఎగ్జెంప్టెడ్) అని ఉండటంతో మెడికల్ సీటు కోల్పోతామని విద్యార్థితో పాటు తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. తమ సమస్యను పరిష్కరించాలంటూ మంత్రి నారా లోకేష్ ను ఆశ్రయించారు. దీంతో తక్షణమే స్పందించిన మంత్రి లోకేష్.. గతంలో ఐఐటీ, ఎన్ఐటీ విద్యార్థులకు ఇంగ్లీష్ సబ్జెక్టులో కనీస మార్కులు 35 కలుపుతూ జారీ చేసిన ప్రత్యేక జీవో ద్వారానే బైపీసీ విద్యార్థికి కూడా మార్కుల మెమోలో కూడా కనీస మార్కులు కలిపి సమస్యను పరిష్కరించారు. తక్షణమే స్పందించి తమకు అండగా నిలవడం పట్ల మంత్రి నారా లోకేష్ కు విద్యార్థి, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# జగన్మోహన్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి

## -ఎన్టీఆర్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోళ్ల పవన్ కుమార్.




**నూజివీడు,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీపై వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఎన్టీఆర్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోళ్ల పవన్ కుమార్ తీవ్రంగా ఖండించారు. గురువారం నూజివీడు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దేశ భద్రత కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం దుర్మార్గమైన ఎలక్షన్ కమిషన్ నిర్ణయాల పైన పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీని దేశ ప్రజలందరూ మెచ్చుకుంటుంటే జగన్మోహన్ రెడ్డి ఓర్వలేక రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని గోళ్ల పవన్ కుమార్ మండిపడ్డారు. గత 12 సంవత్సరాలుగా బిజెపి చేస్తున్న దుర్మార్గాలను పల్లెత్తు మాట్లాడకుండా వ్యవసాయ నల్ల చట్టాల అమలు చేసిన, ఎన్ ఆర్ సి చట్టం ప్రవేశపెట్టిన రాష్ట్రానికి ఏ విధమైన మేలు చేయకపోయినా బిజెపిని ఏమీ అనడని బిజెపికి అద్దె మైకు లాగా జగన్మోహన్ రెడ్డి తయారయ్యాడని పవన్ కుమార్ విమర్శించారు. జగన్ కి ఏం చేయాలో అర్థం కాక, బిజెపికి ఎలా దగ్గర అవ్వాలో తోచక ఈ విధంగా రాహుల్ గాంధీ పై వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి గత 11 సంవత్సరాలుగా బెయిల్ మీద ఉండి, కనీసం ఒక్కసారి కూడా కోర్టుకు కూడా హాజరుకాకుండా వేసులుబాటు కల్పించిన బిజెపిని పొగడటానికి తమకు అభ్యంతరం లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని చూసి జగన్ భయపడుతున్నాడని, కాంగ్రెస్ పార్టీని కానీ కాంగ్రెస్ నాయకులను గాని చులకన చేసి మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకోవడం జగన్ కి అలవాటని, రాజశేఖర్ రెడ్డి కి నిజమైన వారసురాలు షర్మిలమ్మ మాత్రమే అని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే రాజశేఖర్ రెడ్డి ఆఖరి కోరిక అని, తండ్రి కోరికను నెరవేర్చడంలో షర్మిలమ్మ అకుంఠిత దీక్షతో పనిచేస్తుందన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిని కానీయకుండా జీవితాంతం మోడీ మాత్రమే ప్రధానిగా ఉండాలని జగన్ భావిస్తున్నాడని విమర్శించారు. ఈ విధంగా చూస్తే రాజశేఖర్ రెడ్డి కి జగన్మోహన్ రెడ్డి ఎలా వారసుడవుతాడని పవన్ కుమార్ ప్రశ్నించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి కొడుకుగా రాష్ట్ర ప్రజలు నిన్ను ఆదరించారే తప్ప, ఏ విధంగా నువ్వు రాజకీయాలకు పనికిరావన్నారు. ఇకనైనా జగన్ మోహన్ రెడ్డి ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సన్నద్ధం - జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.




**విజయవాడ,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈనెల 15వ తేదీన నిర్వహించనున్న రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి సర్వం సిద్ధంగా ఉంచినట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర, విజయవాడ ఆర్డీవో కె. చైతన్యలు వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి ప్రాంగణాన్ని సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. త్రివర్ణ శోభిత వేడుకలకు సంబంధించి ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. రాజకుమారి, డిప్యూటి కమీషనర్ ఆఫ్ పోలీస్ కె.వి.జి. లలిత, ప్రోటోకాల్ డైరెక్టర్ టి. మోహన్‌రావులు సమన్వయకర్తలుగా వ్యవహరిస్తారన్నారు. ఏఎస్పి కాకినాడ పి దేవరాజ్ మనీష్ పరేడ్ కమాండర్‌గా, ఏపీఎస్పీ 6వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ పీవీ హనుమంతు పరేడ్ సెకండ్-ఇన్-కమాండ్‌గా, పరేడ్ అడ్జుటెంట్‌గాఏపీఎస్పీ శ్రీకాకుళం 1వ బెటాలియన్ జి.రాఘు లు వ్యవహరించనున్నారన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కవాతులో ఏపీఎస్పీ రెండో బెటాలియన్ (కర్నూలు), ఏపీఎస్పీ 5వ బెటాలియన్ (విజయనగరం), తెలంగాణ స్టేట్ పోలీస్, ఏపీఎస్పీ 16వ బెటాలియన్ (విశాఖపట్నం), ఏపీఎస్పీ 3వ బెటాలియన్ (కాకినాడ), ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌సిసి బాలురు, ఎన్‌సీసీ బాలికలు, ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఏపీ రెడ్‌క్రాస్ సొసైటీ, ఏపీ సైనికల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ బృందాలు పాల్గొననున్నాయి. బ్రాస్‌బ్యాండ్స్ విభాగంలో కర్నూలు, కాకినాడ, విజయనగరం, మంగళగిరి, వెంకటగిరి, భకరాపేట, అనంతపురం, విశాఖపట్నం, ఏపీఎస్పీ బెటాలియన్‌తో పాటు ఎస్ఏఆర్ సీపీఎల్ హైదరాబాద్ యూనిట్ బ్రాస్, బ్రాస్‌బ్యాండ్స్ విభాగంలో పాల్గొంటాయని, మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్స్ పైప్‌బ్యాండ్, ప్రదర్శించనున్నాయని ఆయన తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్, గుప్తా, ప్రధాన కార్యదర్శి కె. విజయనంద్, ప్రిన్సిపల్ సెక్రటరీ జి.ఎ.డి ముఖేష్ కుమార్ మీనా, అడిషనల్ డిజిపి ఎన్ మధు సూదన్‌రెడ్డి, రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ, అలంకృత శకటాలు పెరేడ్ లో పాల్గొంటాయన్నారు. గౌరవ రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, న్యాయమూర్తులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర, జిల్లాస్థాయి అధికారులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరుకానున్నారన్నారు. ప్లానింగ్, సిఆర్‌డిఏ, పరిశ్రమలు, పౌరసరఫరాలు, ఆర్‌టిజిఎస్, పంచాయతీరాజ్, స్వచ్ఛంద్ర కార్పొరేషన్, అటవీ, రవాణా, ఏపి మ్యారెన్‌టైన్ బోర్డు, వైద్య కుటుంబ సంక్షేమ, విద్య, వ్యవసాయ, సెర్ఫ్, మహిళా శిశు సంక్షేమం, హ్యాండ్‌లూమ్ అండ్ టెక్స్‌టైల్స్, పట్టు పరిశ్రమ, టూరిజం, మెప్మా, ఎనర్జీ తదితర శాఖలకు చెందిన శకటాలు ప్రదర్శనలో పాల్గొంటాయని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

# స్త్రీ శక్తి కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతం చేద్దాం

## - ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేయనున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకం స్త్రీ శక్తిని ఈ నెల 15న శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబునాయుడు ప్రారంభించనున్న దృష్ట్యా ఇందుకు సంబంధించిన కార్యక్రమాన్ని విజయవంతం చేయ డంలో జిల్లా అధికారులు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ సిటీ టెర్మినల్‌లో స్త్రీ శక్తి పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సమన్వయ శాఖల అధికారు లతో కలిసి పరిశీలించారు. శుక్రవారం మధ్యాహ్నం 3.30 గంటలకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించనున్నారని, కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనసమండలి సభ్యులు, శాసనసభ్యులు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లతో పాటు రాష్ట్ర ఉన్నతాధికారులు, రోడ్డు రవాణా సంస్థ ఉన్నతాధికారులు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా నిర్వహించే సభకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తిచేసి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులకు స్వాగతం పలికి వారికి కేటాయించిన సీట్లలో ఆసీనులయ్యేలా సమన్వయ అధికారులు పర్యవేక్షించాలన్నారు. పెద్దఎత్తున మహిళలు కార్యక్రమంలో పాల్గొననున్న దృష్ట్యా వారికి అవసరమైన సీటింగ్ ఏర్పాట్లతో పాటు తాగునీరు సౌకర్యం కల్పించాలని.. బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అత్యంత ప్రతిష్టాత్మక స్త్రీ శక్తి కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతానికి జిల్లా అధికారులు.. రాష్ట్ర రవాణా శాఖ.. ఇతర ఉన్నతాధికారుల సూచనల మేరకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# ఆగష్టు 15న అసెంబ్లీ,ఎపి సచివాలయం,హైకోర్టుల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**అమరావతి,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని 15వతేదీ శుక్రవారం ఉదయం 8గం.లకు రాష్ట్ర శాసన సభ ప్రాంగణంలో రాష్ట్ర శాసన మండలి అధ్యక్షులు కొయ్యే మోషేన్ రాజు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు.

**రాష్ట్ర శాసన సభ భవన ప్రాంగణంలో..** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని 15వతేది శుక్రవారం ఉదయం 8.15 గం.లకు రాష్ట్ర శాసన సభ భవనం ముందు జరిగే వేడుకల్లో రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు.

**రాష్ట్ర సచివాలయం మొదటి భవనం వద్ద:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రాష్ట్ర సచివాలయం మొదటి భవనం వద్ద ఉ.7.30 గం.లకు జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..
మరియు వార్తాప్రభ 24వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తూ ప్రజలకు,
ప్రభుత్వానికి వారధిగా నిలిచిన "వార్తాప్రభ"
నిత్యనూతనంగా వెలుగొందాలని ఆశిస్తూ...
మిత్రులకు, శ్రేయోభిలాషులకు 24వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..
మరియు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..

# మచిలీపట్నం జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం
సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మరియు సిబ్బంది

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో..

# కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్
కేంద్ర కార్యాలయము : మచిలీపట్నం, ఫోన్ : 9866057711
ప్రాంతీయ కార్యాలయము : విజయవాడ, ఫోన్ : 9866057171

బ్యాంకు అందిస్తున్న సేవలు
- అన్ని బ్యాంకుల కంటె సేవింగ్స్ మరియు టర్మ్ డిపాజిట్ల పై అత్యధిక వడ్డీ ఇస్తున్న బ్యాంకు.
- బ్యాంకు డిపాజిట్ల పై రూ. 5 లక్షల వరకు ఇన్సూరెన్స్ భద్రత.
- ఖాతాదారులకు RUPAY డెబిట్ కార్డు మరియు మొబైల్ ATM వ్యాన్ సౌకర్యం.
- మొబైల్ బ్యాంకింగ్ యాప్ ద్వారా RTGS / NEFT / IMPS సేవల సదుపాయం.
- అన్ని బ్రాంచీలలో ఖాతాదారులకు సేఫ్ డిపాజిట్ లాకర్ల సదుపాయం.
- అన్ని UPI యాప్‌లు - ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం అందుబాటులో ఉన్నాయి.

MOBILE BANKING APPLICATION
Step 1 : Open Play Store (Or) QR COde Scanner
Step 2 : Search "Krishna DCCB A.P."
Step 3 : Scan QR Code & Download Mobile APP

ది. 23-4-2025 నుండి డిపాజిట్ల పై చెల్లించు వడ్డీరేట్లు (సం॥నకు)
సేవింగ్స్ డిపాజిట్ల పై - 4.00%
ఫిక్సడ్ డిపాజిట్ల పై
15 రోజుల నుండి 90 రోజుల వరకు 6.00 %
91 రోజుల నుండి 180 రోజుల వరకు 6.50 %
181 రోజుల నుండి 364 రోజుల వరకు 7.00 %
1 సంవత్సరము నుండి 3 సంవత్సరముల వరకు 7.50 %
3 సంవత్సరముల ఒక్కరోజు మరియు ఆపైన 8.00 %
సీనియర్ సిటిజన్స్‌కు 0.75% } అదనముగా
ఏ.ఎ.సి.యస్.లకు 0.75% } ఇవ్వబడును.

All Services are Available
BHIM UNIFIED PAYMENTS INTERFACE
UPI
PhonePe
Paytm UPI
amazon pay UPI
G Pay

శ్రీ నెట్టెం శ్రీరఘురామ్
Chairman
ఎ. శ్యామ్ మనోహర్
Chief Executive Officer
ఇతర వివరములకు మీ సమీప కృష్ణా డిసిసిబి బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించగలరు.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..
మాతృభూమి కోసం తన ధన మాన, ప్రాణాలను త్యాగం చేసిన భారతమాత ముద్దు బిడ్డలకు వందనం, అభివందనం.. 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
# గుత్తికొండ శ్రీ రాజబాబు
ఆం. ప్ర. రాష్ట్ర నాయకులు,
భారతీయ జనతా పార్టీ (భాజపా)

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..
ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేద్దాం -దేశభక్తిని చాటుదాం
# సూరే లక్ష్మీనారాయణ (గాంధీ)
బిజెపి మచిలీపట్నం
పార్లమెంటరీ కన్వీనర్
మరియు జిల్లా అధికార ప్రతినిధి

"వార్తాప్రభ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిజాలను నిర్భయముగా రాస్తూ.. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ.. అలుపెరగని పోరాటం సాగిస్తూ..24వ వార్షికోత్సవం జరుపుకుంటున్న వార్తాప్రభ యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టు సోదరులకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు.. మీ..
# దింట్యాల రాంబాబు
తెలుగుదేశం పార్టీ
గుడివాడ పట్టణాధ్యక్షుడు..

"వార్తాప్రభ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిజాలను నిర్భయముగా రాస్తూ.. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ.. అలుపెరగని పోరాటం సాగిస్తూ.. 24వ వార్షికోత్సవం జరుపుకుంటున్న వార్తాప్రభ యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టు సోదరులకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు.. మీ..
# LN యర్లగడ్డ శ్రీనివాసరావు (వాసు)
కార్యనిర్వాహణాధికారి,
శ్రీ వీరాంజనేయస్వామివారి దేవస్థానం, గుడివాడ
శ్రీ విఘ్నేశ్వరస్వామివారి దేవస్థానం, గుడివాడ
లైన్స్‌క్లబ్ కృష్ణాజిల్లా COORDINATOR
TEMPLES RENOVATION
GUDIVADA LOINS CLUB SERVICE CHAIRPERSON

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..
ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేద్దాం -దేశభక్తిని చాటుదాం
# గుత్తా శివరామకృష్ణ (చంటి)
మాజీ తూర్పుకృష్ణా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్
సీనియర్ తెలుగుదేశం నాయకులు

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
మాతృభూమి కోసం తన ధన మాన, ప్రాణాలను త్యాగం చేసిన భారతమాత ముద్దు బిడ్డలకు వందనం, అభివందనం.. 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
నడవండి నడిపించండి ఆరోగ్యంగా జీవించండి
# ది గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్
(వాకర్స్ ఇంటర్నేషనల్ అనుబంధ సంస్థ)
ప్రెసిడెంట్ : Wr. యమ్. పవని
సెక్రటరీ : Wr. వి. ప్రతిమ
ట్రెజరర్ : Wr. యమ్. కృష్ణకుమారి

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
# మానవత స్వచ్ఛంద సేవా సంస్థ
402/2004
గుడివాడ
మానవత
మానవత స్వచ్ఛంద సేవా సంస్థ గుడివాడ శాఖ తరపున యావత్ ప్రజానీకానికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..
దండమూడి సీతారామస్వామి, ప్రెసిడెంట్
నందమూరి పద్మజ, సెక్రటరీ
బి. రాధాకృష్ణ, కోశాధికారి
మరియు కార్యవర్గము

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
# మానవత స్వచ్ఛంద సేవా సంస్థ
కలిదిండి శాఖ
మానవత
అధ్యక్షులు : శ్యామలరావు గుప్తా
ప్రధాన కార్యదర్శి : మారిశెట్టి శ్రీనివాసరావు
కోశాధికారి : ప్రత్తి వీర వెంకట శ్రీనివాసరావు
ఛైర్మన్ : పేటేటి వివేకనంద
జిల్లా జాయింట్ సెక్రటరీ : గోదావరి సత్యనారాయణ
గౌరవ డైరెక్టర్ : మారుబోయిన రత్నరావు
మరియు కార్యవర్గ సభ్యులు, డైరెక్టర్లు

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
వార్తా ప్రభ పాఠకులకు, ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు స్వాతంత్ర దినోత్సవ వేడుక శుభాకాంక్షలతో.....
# వీర్ల శ్రీనివాస్ యాదవ్
స్టాఫ్ రిపోర్టర్,వార్తా ప్రభ,గుడివాడ

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
మరియు వార్తాప్రభ వార్షికోత్సవ శుభాకాంక్షలు
# వై.ఎల్. కుమార్
ఫైర్ డిపార్ట్‌మెంట్, గుడివాడ..

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..
మాతృభూమి కోసం తన ధన మాన, ప్రాణాలను త్యాగం చేసిన భారతమాత ముద్దు బిడ్డలకు వందనం, అభివందనం.
79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
# యక్కలి మణిదీప్
కృష్ణాజిల్లా అధ్యక్షులు
ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ

HAPPY INDEPENDENCE DAY
గుడివాడ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత,
మా ప్రియతమ నాయకులు
గుడివాడ నియోజకవర్గ శాసనసభ్యులు
శ్రీ వెనిగండ్ల రాము గారికి
టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు
నియోజకవర్గప్రజలకు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
# మజ్జాడ నాగరాజు
కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, గుడివాడ, కృష్ణాజిల్లా

INDIA
ఆధ్యాత్మికజిజ్ఞాసాపరులు.. ఆలయాల అభివృద్ధికి
అనునిత్యం కృషిసల్పుతున్న
గుడివాడ నియోజకవర్గ శాసనసభ్యులు
శ్రీ వెనిగండ్ల రాము గారికి
గుడివాడ నియోజకవర్గప్రజలకు
అశేషభక్తజన కోటికి
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
# కందుల వేణుగోపాలరావు
శ్రీ భీమేశ్వరస్వామి గ్రూపు దేవాలయాల కార్యనిర్వహణాధికారి, బంటుమిల్లి రోడ్డు, గుడివాడ, కృష్ణాజిల్లా

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188